సుండుపల్లిలో డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి రాష్ట్ర డిజిపి కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి సోమవారం అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణ కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం మండల కేంద్రానికి చెందిన బాగంపల్లి మిన్నమరెడ్డి పార్వతమ్మ, రాజంపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి యర్రపురెడ్డి జయమ్మ, ఏపీ టూరిజం రాష్ట్ర డైరెక్టర్ అజంతా రాణి, మిన్నమరెడ్డి గంగిరెడ్డి, నిన్నమరెడ్డి మౌర్యా రెడ్డి, శెట్టిపల్లి హరిత ఉపేంద్ర రెడ్డి,అనిరుద్ రెడ్డి,లను తన డాక్టర్ పొట్టి జనార్ధన్ రెడ్డి స్వగృహంలో కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 13, డిసెంబర్ 2023 | 8 పేజీలు

14న రాష్ట్రవ్యాప్త ఆందోళనను..

జయప్రదం చేయండి

కడప జిల్లాలో కరువుపై స్పందించని ఎమ్మెల్యేలు, ఎంపీ

రౌండ్ టేబుల్ సమావేశంలో సీపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రవ్యాప్తంగా ఒకవైపు కరువు, మరోవైపు మిచౌంగ్ తుఫాను వల్ల ప్రజలు పెద్ద ఎత్తున నష్టపోయి కష్టాల్లో ఉంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడా లేదని కరువు, తుఫాన్ సహాయక చర్యలపై డిసెంబర్ 14న జిల్లా కలెక్టరేట్ల వద్ద జరుగు ఆందోళనలు జయప్రదం చేయాలని సీపీఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, జమ్మలమడుగు టీడీపీ ఇన్చార్జి భూపేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం జమ్మలమడుగు ఆర్అండ్‌బి కార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యంలో అఖిలపక్షం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఈశాన్య, నైరుతి ఋతుపవనాలు దరి చేరక తగినంత వర్షపాతం నమోదు కాలేదు అన్నారు. వర్షాలు వస్తాయన్న నమ్మకంతో రైతులు దుక్కి దున్ని, ఎరువులు, విత్తనాలు విత్తితే మొలకెత్తకుండానే బుగ్గిపాలయ్యాయి అన్నారు. అరాకొరగా వేసిన పంటలు కూడా తెగుళ్లు, వర్షాభావంతో పూర్తిగా ఎండిపోయాయన్నారు. మరో మారు కడప జిల్లా కరువు వాతన పడ్డప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 103 కరువు మండలాల జాబితాలో ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో ఒక్క మండలం కూడా కరువు జాబితాలో చేర్చకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అన్నారు. ఎన్నికల ముందు నీటి పారుదల ప్రాజెక్టులకు నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రతి గ్రామానికి తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించి కరువు, వలసలు, ఆత్మహత్యల నుండి శాశ్వతంగా విముక్తి చేస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు దాటిన గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగు గంగా, వెలుగొండ, రాజోలి ప్రాజెక్టులు, పంట కాలువలు పూర్తికి అవసరమైన నిధుల కేటాయింపులో తీవ్రమైన నిర్లక్ష్యం చేయడం వల్ల రాయలసీమ మరో మారు కరువాతన పడ్డది అన్నారు. కరువు, తుఫాను జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్ర పరిశీలక బృందాలను పంపించి కేంద్ర ప్రభుత్వం సహాయ చర్యలు చేపట్టాలన్నారు. కరువు మాన్యువల్ ను కూడా సమూలంగా మార్చాలన్నారు. ఇంతటి విపత్తు సంభవించిన జిల్లాలో ఎంపీ, ఎమ్మెల్యేలు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో కరువు విలయతాండవం చేస్తున్న కరువు జాబితాలో ఒక్క మండలం చేర్చకపోతే ఒక్క ప్రజాప్రతినిధి కూడా

-2లో

సామాజిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున

విశాలాంధ్ర -రాజంపేట: సామాజిక సాధికారతే వైఎస్ఆర్సిపి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున, డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మాజీ ఎంపీ బుట్టా రేణుక అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన రాజంపేటలో సామాజిక సాధికారిక బస్సు యాత్రను రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా తోట కళ్యాణ మండపంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించిన అనంతరం మన్నూరు నుండి పాత బస్టాండ్ వరకు వారి ర్యాలీతో బస్సు యాత్రను చేపట్టారు. అనంతరం పాత బస్టాండ్ కూడలిలో బహిరంగ సభను నిర్వహించారు. ముందుగా రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి దే అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అన్ని రంగాలలో నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో 175 అసెంబ్లీ నియోజకవర్గాలలో వైఎస్ఆర్ సీపీ జెండా ఎగురుతుందన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం అంజాద్ భాష, మాజీ ఎంపీ బుట్టా రేణుక, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా

-5లో

పాలస్తీనా విమోచనకై ..

గళమెత్తుదాం పుస్తకం ఆవిష్కరణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక పెన్నానగర్‌లోని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో విశాలాంధ్ర పబ్లికేషన్ వారు ప్రచురించిన పాలస్తీన విమోచనకై గళమెత్తుదాం అనే పుస్తకాన్ని ప్రముఖ కథా రచయిత, న్యాయవాది దాదా హయాత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మాధ్యమం, దేశీయమాధ్యమం ఇజ్రాయిల్‌కు పాలస్తీనాకు జరుగుతున్నటువంటి ఘర్షనను వక్రీకరించి ప్రసారం చేస్తున్నాయని, పాలస్తీనియన్లు తమ భూభాగం కోసం చేస్తున్న పోరాటాన్ని ఉగ్రవాద చర్యలుగా పేర్కొంటూాయ సత్యాన్ని వక్రీకరిస్తూ, ఈ ఘర్షనను రెండు మతాల మధ్య జరుగుతున్నటువంటి ఘర్షనగా తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. మొదటి ప్రపంచయుద్ధం కాలం నాటి పుండి సామ్రాజ్యవాసదేశాలైన బ్రిటీషర్స్, అమెరికరన్స్ పాలస్తీన భూభాగాన్ని యూదులు ఆక్రమించుకోవడానికి ఈ పుస్తకం సవివరంగా తెలియజేస్తున్నదని అన్నారు. పాలస్తీనాలోని అరబ్బులను పారద్రోలి కృత్రిమమైన ఇజ్రాయిట్‌ను సృష్టించి తద్వారా పాలస్తీన చుట్టుప్రక్కలున్న దేశాలలోని చమురు గనులపై ఆధిపత్యం సంపాదించుకోవడం కోసం, ఈ చర్యలను

-2లో

వైసిపి పాలనలో పండ్ల తోటల రైతులకు తీరని అన్యాయం

దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన టిడిపి రాష్ట్ర కమిటీ సభ్యులు

విశాలాంధ్ర రాజంపేట: వైసిపి నాలుగున్నర సంవత్సరాల పాలనలో పండ్లతోటల రైతులకు తీరని అన్యాయం జరిగిందని మాజీ ఎమ్మెల్సీ, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ బత్యాల చంగల్ రాయుడు అన్నారు. మంగళవారం రాజంపేట మండలం లోని పలు గ్రామాలలో పడిపోయిన అరటి తోటలను రాజంపేట అబ్జర్వర్ నెట్టెం వెంకటేశ్వర్లు రైల్వే కోడూరు అబ్జర్వర్ వి.హేమాంబరధర రావు, రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి డాక్టర్ సుధాకర్, కోడూరు అసెంబ్లీ తెలుగు రైతు అధ్యక్షుడు నాగినేని వెంకటరమణ, రాజంపేట అసెంబ్లీ తెలుగు రైతు అధ్యక్షుడు పొట్టేటి వెంకటసుబ్బారెడ్డిలు పంట నష్టాన్ని పరిశీలించారు. రాజంపేట మండలలోని పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి తుఫాను కు నేలకొరిగిన అరటి తోటలను పరిశీలించి ఏ రైతు ఎంత మేరా నష్టపోయారని అంచనాలను తయారు చేశారు. ఈ సందర్భంగా బత్యాల మరియు అబ్జర్వర్లు మాట్లాడుతూ రైతులు తుఫాను వల్ల పలు గ్రామాల్లో సుమారు 2000 ఎకరాలు తీవ్రంగా నష్టపోతే వైసిపి ప్రభుత్వం వారిని ఆదుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఒక్కో రైతుకు ఎకరాకు రెండు లక్షల మేర నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.వైసీపీ పాలనలో ఎరువులు విత్తనాల ధరలు, విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి రైతుల నడ్డి విరిచి వారిని కోలుకోలేకుండా చేశారని దుయ్యపట్టారు. అందుకే తమ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తుఫాను వలన నష్టపోయిన పండ్ల తోటలను పరిశీలించి అక్కడికి అక్కడే రైతులను అడిగి స్వయంగా తెలుసుకొని పంట నష్టం అంచనాలు తయారు చేసి తమ నాయకుడు ద్వారా ప్రభుత్వానికి అందజేసి రైతులకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.వైసిపి ప్రభుత్వం రైతులను ఆదుకోకపోతే టిడిపి ప్రభుత్వం వచ్చాక ఈ నివేదిక ప్రకారం ఎవరైతే నష్టపోయారో ఆ పండ్ల తోటల రైతులందరికీ నష్టపరిహారం చెల్లిస్తామని రైతులకు హామీ ఇచ్చి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మునక్కాయలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటరమణ రాజు మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేసి దెబ్బతిన్న రైతుల పంట పొలాలను పరిశీలించడానికి హాజరైన అబ్జర్వర్లను శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పండ్ల తోటల రైతులు తదితరులు పాల్గొన్నారు.

-3లో

రిమ్స్‌లో నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర -కడప : ఇందు మూలముగా తెలియజేయడం ఏమనగా.. ఆసుపత్రి నూతన భవనాలకు కొత్త లైన్ల ఏర్పాటు కారణంగా రిమ్స్ (జిజిహెచ్) ఆసుపత్రికి (13/12/2023) ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలియజేయడమైనది. కావున ఆ సమయంలో ఆపరేషన్ థియేటర్లలో సర్జరీలు వాయిదా వేసుకోవాలని, ఏదైనా అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసుకోగలరని కడప ఏపీ ఎస్పీడిసీఎల్ డి ఇ ఇ ఆసుపత్రి పరిపాలనా యంత్రాంగానికి మనవి చేశారు.

ఘనంగా విజయమ్మ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బద్వేలు : తెలుగుదేశం పార్టీ బద్వేలు మాజీ శాసన సభ్యురాలు కే విజయమ్మ జన్మదిన వేడుకలను మంగళవారం కాశినాయన మండల పరిధిలోని వడ్డమాను గ్రామ సమీపంలోని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు రితీష్ రెడ్డి నిర్వహిస్తున్న పాదయాత్ర శిబిరంలో రితీష్ రెడ్డి సమక్షంలో తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు సుధారాణి, నియోజకవర్గ అధ్యక్షురాలు మాచుపల్లి లక్ష్మీదేవి, పోరుమామిళ్ల సర్పంచ్ హబీబున్నీసా, 33 వ వార్డు కౌన్సిలర్ మిత్తికాయల సునీత యాదవ్ ల ఆధ్వర్యంలో విజయమ్మ నుగజామాలతో సత్కరించి కేకు కోసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో తండ్రి బిజీ వేముల వీరారెడ్డి మరణానంతరం రాజకీయరంగ ప్రవేశం చేసిన విజయమ్మ 23 సంవత్సరాలుగా నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని సమర్థవంతంగా నడుపుతూ మహిళా శక్తికి నిదర్శనంగా నిలిచింది అన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న విజయమ్మ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి మహిళా మణులకు ఆదర్శంగా నిలిచి మహిళలకు పూర్తిదాయకంగా నిలవాలని కోరుకుంటున్నాం అన్నారు.

ఏ.యన్.యమ్‌లకు సీనియారిటీ లిస్ట్‌లో చోటు కల్పించండి

విశాలాంధ్ర - కడప : కడప ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రత్న కుమారిని కలిసిన ఏపీ ఎన్జీఓ జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు మరియు జిల్లా కార్యదర్శి డి. రవికుమార్ ఆర్ డిని కలిసి జిల్లా లో దాదాపు 85మంది ఎల్ హెచ్ వి ట్రెనింగ్ పూర్తి చేశారని వారిని జిల్లా అధికారుల నుండీ వివరాలు తెపించుకొని సీనియర్టీ లిస్ట్ తయారు చేయాలని తరువాత మహిళా సూపెర్వైసర్లకు పి.ఎచ్.యన్.గా పదోన్నతులు కలిపించాలని కోరడమైనది. ఆర్ డి మేడం సానుకూలంగా మాట్లాడుతూ నాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సహ అధ్యక్షులు తిమ్మారెడ్డి, కోశాధికారి నిత్యపూజయ్య, ఉపాధ్యక్షులు బాలపుల్లయ్య, సిటీ అధ్యక్షులు చిన్నయ్య, సైలేశ్వర్ రెడ్డి, పద్మనాభం పాలుగోన్నారు.

.. జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి) మాట్లాడకపోవడం ప్రజల పట్ల వీరుకున్న చిత్తశుద్ధి బయటపడుతుందన్నారు. జిల్లా పరిషత్ సమావేశంలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కరువు పై ప్రస్తావన చేస్తే అధికార పార్టీ మంత్రి ప్రజాప్రతినిధులు కరువుపై అవహేళన చేయడం వారి అహంకారానికి పరాకాష్ట అన్నారు. కరువు తుఫాను సహాయక చర్యలకై ఈనెల 14న కలెక్టరేట్ల వద్ద జరుగు ఆందోళన జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు సుబ్బారెడ్డి, భాస్కర్, సిపిఐ నాయకులు ప్రసాదు, ఓబులేసు, నారాయణ, దాసు, విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్పరాజు, జనసేన నాయకులు అల్లం సూరి, ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహులు, మునిస్వామి, సిపిఐ మైలవరం మండల నాయకులు కృష్ణ, రమణ, మధు, మునిరెడ్డి, ధనుంజయ, టిడిపి రైతు సంఘం నాయకులు మల్లికార్జున సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి అసలు రూపం బయటపడింది: ఇన్సాఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందేందుకే ఓ పథకం ప్రకారమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 1995 వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని బిజెపి రాజ్యసభ సభ్యులు హరినాథ్ సింగ్ యాదవ్ పార్లమెంట్లో ప్రైవేటు బిల్లు పెట్టడం ద్వారా ముస్లిం మైనార్టీలపై బీజేపీ అసలు రూపం బయటపడిందని ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు కేసి. బాదుల్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక హెూచిమిన్ భవన్ యందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ ఒక పక్క వక్ఫ్ సవరణ చట్టం రద్దు, మరో ప్రక్క జమ్మూ కాశ్మీర్ పై ఆర్టికల్ 370 సుప్రీంకోర్టు తీర్పులు ముస్లిం మైనార్టీ వర్గాన్ని కలవరపాటుకు గురి చేస్తున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అధికార,ప్రతిపక్ష పార్టీలు ఓట్లు సీట్లు ప్రాతిపదికపైన కాకుండా మైనార్టీలకు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టికల్ 3 ప్రకారం ఏ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లు పైన అభిప్రాయం తెలుసుకొనే నిమిత్తం రాష్ట్ర అసెంబ్లీకి, రాష్ట్రపతికి నివేదించాల్సి ఉంటుంది కానీ కేంద్రంలోని ప్రభుత్వం ఏకపక్షంగా రాష్ట్రాల ఏర్పాటు సరిహద్దుల మార్పుపై రాజ్యాంగ విరుద్ధం గా నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. ఫెడరల్ వ్యవస్థకు తూట్లు పొడిచే విధంగా సాక్షాత్తు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మొన్న జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికలలో ముస్లిం మైనార్టీలకు ఇస్తున్న రిజర్వేషన్లు రద్దు చేస్తామని బహిరంగంగా ప్రకటించడం మైనార్టీల పైన బిజెపి అసలు రూపం బయటపడిందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఇన్సాఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గౌస్, నాయకులు ఎన్.దస్తగిరిలు పాల్గొన్నారు.

కన్నుల పండువగా శివపార్వతుల గ్రామోత్సవం

విశాలాంధ్ర-చెన్నూరు : మండల పరిధిలోని శివాల్ పల్లె గ్రామంలో వెలసిన శ్రీ కాశీవిశ్వనాథ స్వామి దేవాలయ గ్రామోత్సవం కన్నుల పండువగా దేవస్థాన చైర్మన్ గొర్రెపాటి శివారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వచ్చిన భక్తుల సౌకర్యార్థం అన్ని సదుపాయాలను చైర్మన్ దగ్గరుండి పర్యవేక్షిం చారు. కార్తీకమాసం ముగింపు సందర్భంగా ఆల యం నుండి ఉత్సవ మూర్తులను గ్రామానికి ఊరేగింపుగా తీసుకురావడం జరిగింది. భాజా భజంత్రీలు, మంగళవాయిద్యాలు, బాణాసంచా పేలుళ్లు, నెల్లూరు వారిచే కోలాటం యువకుల కేరింత మధ్య సాగిన గ్రామోత్సవాన్ని చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తు లు తరలివచ్చారు. రా త్రి ప్రారంభమైన గ్రామోత్సవం మంగళవారం ఉదయం 9 గంటలకు ముగిసిం ది. గ్రామం లోని భక్తులు స్వామి వారికి కొబ్బరి కాయలు సమ ర్పించి తమ మొక్కులు తీర్చు కున్నా రు. చైర్మన్ శివారెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చడంలో కుర్రకారు ఉర్రూతలూగారు. వైభవంగా గ్రామోత్స వాన్ని నిర్వ హించారు. నేడు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని దేవస్థాన చైర్మన్ ఆధ్వర్యంలో భారీగా నిర్వహించడం జరుగుతుందని భక్తులు విరివిగా పాల్గొని అన్నసంతర్పణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

కడప జిల్లాలో పోలీసులకే రక్షణలేదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఈ రాష్ట్రంలో పోలీసుల మీదే దాడి జరిగితే రక్షనే లేదు పోలీస్ శాఖ ప్రజలకు ఏమీ రక్షణ ఇవ్వ గలదని సమాజంలో ప్రజలు భావిస్తున్నారని టీడీపీ జిల్లా అధికార ప్రతి నిధి మన్సూర్ అక్బర్ కడప విలేకరుల సమా వేశంలో అన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభు త్వంలో ప్రజలకే కాదు సాక్షాత్తు స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ మీద కడప జిల్లాలో దాడులు జరుగుతుం టే ఎమ్మెల్యేలు మంత్రులు ముఖ్యంగా హెూమ్ శాఖ మంత్రి డీజీపీ ఏమిచేస్తున్నారు అని ప్రశ్నించారు. సమాజంలో పోలీస్ శాఖ ఎంతో ఉత్తమమైన శాఖ. ఏ ఆపద ఎదురైనప్పటికి ఏ సంబంధం లేకపోయినా ప్రజలకు రక్త సంబంధం మాదిరి రక్షణ ఇస్తూ సమాజానికి శాంతియుత వాతావరణం కల్పిస్తూ యువత కు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఈ ప్రభుత్వం లో పోలీసులు పోలీసులుగా లేకుండా భానిసలుగా చూస్తూ డీఎస్పీ స్థాయి లాంటి వారిని మంత్రులు విలువ లేకుండా చులకనగా హీనం గా ఉన్నత అధికారులు సమక్షంలో ప్రజల మధ్యలోనే వారిపై దుడుసుగా ప్రవర్తిస్తు న్న వారి పైన ముఖ్యమంత్రి క్రమశిక్షణ చర్యలు తీసుకోని ఉండి ఉంటే యిలాంటి చర్యలు జరిగి ఉండేది కాదు. చరిత్రలో పోలీసులకు గౌరవం పెట్టనిప్రభుత్వంగా నిలుస్తుం దని స్పష్టం చేస్తారు. పోలీస్ ఉన్నత అధికారులు కానిస్టేబుల్, ఎస్ఐ, సీఐ వారి విధుల్లో రాజకీయ వొత్తిళ్లు, ట్రాన్సఫర్లు లేకుం డా జరగకుండా మంచి వారికి విధుల్లో నియమిస్తే ప్రజల్లో పోలీస్ కి స్థాయిపెంచిన వారౌతారని తెలిపారు. పోలీస్ ఉంటేనే సమాజంలో ప్రతిది భద్ర తగా ఉంటుందని పోలీస్ లకి ప్రజలకు స్నేహబంధం పెరగాలని అకాంక్షించారు. పోలీస్ మీద అక్రమ దాడులను తెలుగుదేశం పార్టీ ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, రూపనగుడి హుస్సేన్ పాల్గొన్నారు.

.. గళమెత్తుదాం పుస్తకం ఆవిష్కరణ

(మొదటి పేజీ తరువాయి) వ్యతిరేకించే దేశాలను బెదిరించడం కోసం తమకు ఒక మిలిటరి స్థావరం కావాలి కనుక ఇజ్రాయిల్ సృష్టించి పెత్తనం సాగిస్తుందన్నారు. ఈ దశలో విశాలాంధ్ర పబ్లికేషన్స్ వారు ముద్రించిన పాలస్తీనాపై గళమెత్తుదాం అనే పుస్తకంలో సొంత పౌరులకు చోటులేకుండా చేస్తున్నటువంటి అమెరికన్ సామ్రాజ్యవాద పోకడలపై నెహ్రూ, గాంధీ, సురవరం సుధాకర్‌రెడ్డి, ప్రకాష్‌కారత్ తదితరుల వ్యాసాల సంపుటికను అర్థవంతంగా రచనలు ఉన్నాయని, కనుక ప్రతి ఒక్కరు ఈ పుస్తకాన్ని చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు బి.రామయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు, చేనేతసంఘం నాయకులు డి.శివారెడ్డి, మూమెంట్‌పర్ పీస్ అండ్ జస్టిస్ జిల్లా అధ్యక్షులు సలీం, ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్, యోసోబు, ఆటోయూనియన్ అధ్యక్షులు హరి, నాయకులు మచ్చాశ్రీను, మున్సిపల్ యూనియన్ నాయకులు మధు, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు సందీప్‌కుమార్, ఉపాధ్యక్షులు దస్తగిరి పాల్గొన్నారు.

వీఓఏలకు రివ్యూ సమావేశం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లా గ్రామీణాభి వృద్ధి సంస్థ కార్యాలయం నందు ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆనంద్ నాయక్ వారు స్త్రీ నిధి ద్వారా రుణాలు పొంది ఎక్కువ బకాయి కలిగిన 18 మండలాలకు సంబందించిన 49 గ్రామ సంఘాలకు సంబంధించిన అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు మరియు గ్రామ సంఘం సహాయకులు (వివోఏ) లతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ రివ్యూ సమావేశం నందు ప్రాజెక్ట్ డైరెక్టర్ వారు మండలం వారిగా గ్రామ సంఘం వారిగా అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లను, కమ్యూనిటీ కోఆర్డినేటర్లను మరియు గ్రామ సంఘము సహాయకులను రివ్యూ చేసి బకాయికి గల కారణాలను విశ్లేషించి 20.12.20 తేదీ లోగా రికవరీ చేయించాల ని నిర్దేశించి అందుకు సంబంధించిన సిబ్బందితో అంగీకార పత్రం తీసుకోవడం జరిగినది. ఈ అంగీకారం పత్రం ప్రకారం 20.12.23 తేదీలోగా రికవరీ చేయని సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆదేశించి ఉన్నారు. అలాగే ఎక్కడైనా నిధులు దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా సంబంధిత వారి నుండి ఆస్తులు కూడా జప్తు చేస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో స్త్రీ నిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రమణ రెడ్డి, లావణ్య, డిపిఎం (ఫైనాన్స్), రఘునాథ్ రెడ్డి, డిపిఎం(హెచ్ఆర్) స్త్రీనిధి మేనేజర్లు హాజరు కావడం జరిగినది.

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-వేంపల్లె: అంగన్వాడీలకు సంబంధించి పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ఏఐటియుసి డిమాండ్ చేసింది. ఆ మేరకు ఏఐటీయూసీ, సీఐటీయూలు సం యుక్తంగా వేంపల్లి లో మంగళవారం అంగన్వాడీలు నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా ఏఐటీయూసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి. బాదుల్లా, యూని యన్ నాయకురాలు సరస్వతి, ప్రభావతి, లలితమ్మ, సావిత్రిలు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శైలజ, శాంతకుమారి, శ్యామల, లక్ష్మి , ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నుంచి గంజికుంట నాగరాజు తొలగింపు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సీపీఐ నుండి గంజికుంట నాగరాజును తొలగిస్తున్నట్లు సీపీఐ ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ సీపీఐ రాజుపాళెం మండల కార్యదర్శిగా గంజికుంట నాగరాజు ఉండేవారని, అయితే పార్టీ నియమ నిబంధనలకు లోబడకుండా వాటిని ఖాతారు చేయకుండీ సీపీయేతర వారితో ఏఐఎస్ఎఫ్ లా వింగ్ పేరుతో, ఏఐవైఎఫ్ సంఘాల పేరుతో పట్టణంలో అక్రమ వసూళ్లకు తిరగడం చేస్తున్నాడని తమ దృష్టికి వచ్చిందని, దీనిపై పలుమార్లు మందలిచిన అతనిలో మార్పు రాకపోవడంతో అనివార్యంగా గంజికుంట నాగరాజును ఏరియా, జిల్లా సమితీలో నుండి తొలగిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ వైద్య కళాశాల, కడప

RC.No. 8199/SR/E2/GMC/KDP/2023 Date: 11.12.2023

ప్రభుత్వ వైద్యకళాశాల, కడపలో క్లినికల్, నాన్ క్లినికల్ స్పెషలిటీస్ విభాగముల నందు సీనియర్ రెసిడెంట్స్ నియామకం కోసం వాక్ ఇన్ ఇంటర్వ్యూ.

వివరాల కోసం దయచేసి వెబ్‌సైట్ http://kadapa.ap.gov.in ను సందర్శించండి.

ఇంటర్వ్యూ తేది: 15.12.2023

డాక్టర్ ఎ.సురేఖ, అడిషనల్ డి.ఎం.ఇ./ ప్రిన్సిపల్,
ప్రభుత్వ వైద్యకళాశాల, కడప

క్షయ వ్యాధి నివారణకు బిసిజి వ్యాక్సిన్

విశాలాంధ్ర-నందలూరు: క్షయ వ్యాధి నివారణకు బిసిజి వ్యాక్సిన్ తప్పని సరిగా వేయించుకోవాలని మెడికల్ ఆఫీసర్ కె. శరత్ కుమార్, డాక్టర్ డి.కార్తీక్ విశ్వనాథ్‌లు తెలిపారు. మంగళవారం స్థానిక పిహెచ్‌సి నందు ఆశా డే సందర్భంగా ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎంలకు, ఎంఎల్ హెచ్‌పిఎస్ లకు క్షయ వ్యాధి నిర్మూలనకై సమా వేశము ఏర్పాటు చేసి బిసిజి వ్యాక్సినేషన్‌పై ప్రజలలో అవగాహన కొరకై దిశా నిర్దేశాలు యివ్వడం జరిగింది. ఈ సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలలో టిబి వచ్చి వున్నవారు, గత 3 సంవత్సరాల నుండి టిబి వ్యాధిగ్రస్తులకు దగ్గరగా వున్నవారు, 60 సంవత్సరాలు పైబడిన వారు, మధుమేహంతో బాధపడే వారు, పొగ త్రాగే అలవాటు వున్నవారు అర్హులని, 18 సంవత్సరాలలపు వయస్సు కలిగిన వారు, హెచ్ఐవి వున్నవారు, మద్యపానం అలవాటు వున్నవారు,ఈ కార్యక్రమం లో సిహెచ్‌వో వెంకట నారాయణ, పిహెచ్ఎన్ మరియు సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి గుడి దొంగలు అరెస్ట్

విశాలాంధ్ర-నందలూరు: గత నెల 24న మండలంలోని గొల్లపల్లె మార్గంలో వెలసిన అభయాంజనేయ స్వామి ఆలయంలో చోరి జరిగిన సంఘటన విదితమే. ఈ విషయంలో కేసు నమోదు చేసిన నందలూరు పోలీసులు మంగళవారం రాజంపేట డిఎస్‌పి, సిఐల ఉత్తర్వుల మేరకు బస్టాండులోవాహనాల తనిఖీ చేస్తుండగా అనుమాన స్పదంగా వున్న ముగ్గురు వ్యక్తులు షేక్ సలీం, తిక్కారపు హనుమంతు, కోడూరు గంగయ్యలు పోలీసులను చూసి పారిపోతుండగా వారిని పట్టుకొని విచారించగా, ఆంజనేయ స్వామి గుడిలో చోరి తామే చేయడం వల్ల, భయంతో పారిపోతున్నట్లు తెలపగా వారిని అరెస్టు చేశామని ఎస్ఐ అబ్బుల్ జహీర్ తెలిపారు. వారితో పాటు తాటమాకుల శివకుమార్‌లు ఆంజనేయ స్వామి గుడిలో స్వామి పంచలోహ తొడుగు మరియు హుండీ లో వున్న డబ్బును దొంగిలించారని నిందితులు ఒప్పుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి 20 వేల రూపాయల విలువ కలిగిన ఆంజనేయ స్వామి పంచలోహ తొడుగును స్వాధీన పరుచుకున్నామని, తాటిమాకుల శివకుమార్ పరారీలో వున్నాడన్నారు. అతనిని కూడా పట్టుకుంటామని తెలిపారు.

రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం:ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర - మైలవరం: రాష్ట్ర అభివృద్ధికి సీఎం జగన్ నిరంతరం కృషి చేస్తున్నారని జమ్మల మడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎంపిపి సావిత్రి అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని వేపరాల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపిపి, నేతలు చెన్నకేశవ రెడ్డి, మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పాలనతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు సీఎం జగనన్న అండగా నిలుస్తున్నారన్నారు. గ్రామ సచివాలయము పరిధిలో నాలుగున్నరేళ్లలో డీబీటీ, నాన్ డీబీటీ క్రింద దాదాపు రూ.27.054 కోట్లను పేదలకు అందించామన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్" బుక్ లెట్ లను పంపిణీ చేశారు మునుపెన్నడు లేనివిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయాల వ్యవస్థ తీసుకొచ్చి ప్రజల ఇంటి ముంగిటికే సంక్షేమ పథకాలు నేరుగా అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రిగా మన్నలను పొందారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సావిత్రమ్మ,చెన్నకేశవ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణారెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ గురెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు వినయ్, దొడియం విష్ణు, వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి మహేశ్వరరెడ్డి, ఎంపీటీసీ1 కుమార్, ఎంపీటీసీ 2 శ్రావణి, నాగేంద్ర, సుంకిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఆంజనేయులు, సుబ్బారెడ్డి, సుబ్బరాయుడు, నర్సింహారెడ్డి, నారే రాము శంకర్,వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు వైఎస్సార్సీపీ అభిమానులు పాల్గొన్నారు.

కరువు, తుఫాను బాధితులను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం

- ఈనెల 14న కలెక్టరేట్ వద్ద ధర్నా.. సిపిఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లాలో కరువు, మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో అన్నమయ్య జిల్లా రైతాంగం వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారిని ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని మంగళవారం ఉదయం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు అభిప్రాయపడ్డారు. రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ వలన కోడూరు రాజంపేట నియోజకవర్గంలో ఉద్యాన పంటలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయని అధికార పార్టీ నాయకత్వం అధికారులు దెబ్బతిన్న పంటలు చూడడం ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప ఇంతవరకు రైతాంగానికి ఒరిగింది ఏమీ లేదన్నారు.నష్టపోయిన ఆహార పంటలకు ఎకరాకు రూ.40 వేలు, వాణిజ్య పంటలకు రూ.75 వేలు, ఉద్యాన పంటలకు రూ.1 లక్ష నష్టపరిహారం ఇవ్వాలి. అన్నమయ్య జిల్లాలో 30 మండలాలు ఉంటే కేవలం 18 మండలాలనే కరువు మండలా లుగా ప్రకటించడం చాలా దారుణమన్నారు.వీటితోపాటు కరువు మండలాలుగా ప్రకటించాలి, విద్యార్థుల ఫీజులు రద్దు చేయాలని వాడిమాండ్ చేశారు. ఈనెల 14వ తేదీన అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగు ధర్నా నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. ఈ కార్య క్రమంలో సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్య దర్శి పి మహేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్సూర్, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగేశ్వర నాయుడు బీఎస్పీ నాయకులు యుగంధర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాల్ల శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మురళి,రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏం శివరామకృష్ణదేవరా వంగిమల రంగారెడ్డి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధీర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కల వెంకటేష్, సిపిఐ నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి

టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు జగన్ మోహన్ రాజు డిమాండ్

విశాలాంధ్ర -రాజంపేట: సామాజిక సాధికారతపై మాట్లాడే అర్హత అధికార వైకాపా ప్రభుత్వానికి లేదని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆరోపించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజంపేటలో వైఎస్ఆర్సిపి నాయకులు సామాజిక సాధికార బస్సు యాత్ర,బహిరంగ సభ ఎందుకు నిర్వహించారో అర్థం కావడం లేదన్నారు.అసలు సామాజిక సాధికారత అంటే వైసిపి మంత్రులకు అర్థం తెలుసా అని జగన్ మోహన్ రాజు ప్రశ్నించారు.వైకాపా ప్రభుత్వం బీసీలకు ఏం చేసిందో శ్వేతపత్రం విడుదల చేసి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అంతే కాకుండా అన్నమయ్య ప్రాజెక్టు,మరియు పింఛా ప్రాజెక్ట్ బాధితులకు ఇంతవరకు ఆదుకున్న పాపాన పోలేదని,రాజంపేట జిల్లా కేంద్రం,మెడికల్ కాలేజ్ ఏమైందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.వైసీపీ ప్రభుత్వంలో పేరుకు మాత్రమే 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి కార్పొరేషన్ చైర్మన్లు,డైరెక్టర్లకు కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా లేకుండా చేసిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. వైసిపి ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేపట్టిన ఫలితం రాదన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, సీనియర్ నాయకులు జీవి సుబ్బారాజు,టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష మందికి పైగా అంగన్వాడీల సమ్మె

గుజ్జుల ఈశ్వరయ్య మద్దతు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఆంధ్రప్రదేశ్ అంగ న్వాడి వర్కర్స్ శ్రామిక వర్గ సమ్మెకు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఉమ్మడి కడప జిల్లా గౌరవ అధ్యక్షులు, వీఆర్ఏల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మరియు ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ గుజ్జుల ఈశ్వరయ్య తమ సంఘాల తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్, మినీ వర్కర్స్, హెల్పర్స్ లక్షమందికి పైగా ఈరోజు నుండి నిరవధిక సమ్మెకు పలు అనుబంధ అంగన్వాడీ రాష్ట్ర సంఘాల ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో సమ్మె జరుగుతున్న సందర్భంలో వారికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు జగన్ ప్రభుత్వం పక్క రాష్ట్ర మైనటువంటి తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ వంటి కార్మికవర్గాల పైకి కండకావరంతో దాడికి దిగి భంగపడ్డ కేసీఆర్ సర్కారు నుండి జగన్ సర్కారు గుణపాఠం నేర్చుకోవాలన్నారు.

ఎన్నో ఏళ్ల దశాబ్దాల కల నెరవేర్చిన సీఎం - ఎమ్మెల్యే

(కేడీపీ పోటో 45)

విశాలాంధ్ర - రైల్వే కోడూరు: ఎన్నో ఏళ్ల దశాబ్దాల పేద, బడుగు బలహీన వర్గాల కల ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నెరవేర్చారని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం తహశీల్దారు కార్యాలయం సమావేశం హాలులో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 35/2023 జిఓ జారీ చేసి డికెటి భూములన్నింటిని క్రమబద్ధీకరించిన ఘనత జగనన్నకే దక్కిందని కొనియాడారు. నియోజకవర్గం లోని 5 మండలాలు రైల్వేకోడూరు ఓబులవారిపల్లి చిట్వేల్ పుల్లంపేట పెనగలూరు మండలాలలో 8583 ఎకరాలకు గాను 3783 మంది లబ్ధిదారులకు భూ హక్కు పత్రాలను పంపిణీ చేశామన్నారు.1977 సవరిస్తూ భూ బదలాయింపు ఆర్డినెన్సు తెచ్చారన్నారు. ఈ సమావేశంలో రాజంపేట ఆర్డీఓ రామకృష్ణారెడ్డి, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దులూరు సుబ్బ రామరాజు, తహశీల్దర్లు బి.రామమోహన్, పుల్లారెడ్డి, శిరీష, నరసింహు కుమార్, శ్రీధర్ రావు, డిప్యూటీ తాసిల్దారు డి అమరేశ్వరి ఆర్ఐ రాజశేఖర్, రీసర్వే డిటి మానస సర్వేయర్ సుదర్శన్, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున రెడ్డి, అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి రమేష్, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచులు, ఎంపీటీసీలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కదరకారు అండగా అంత్య క్రియలు జరిపించగా

అనాధగా మారిన సమాజ సేవకురాలికి అంత్యక్రియలు

విశాలాంధ్ర- కమలాపురం : నియోజక వర్గం ప్రజానాయకుడు నిరుపేదల సేవ కుడు పుణ్య భూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీ భట్ల సత్య సాయి నాథ్ శర్మ అనాధగా మారిన సమాజ సేవకురాలికి దగ్గర ఉండి అంత్య క్రియలు జరిపించి మానవత్వం చాటుకున్నాడు. కమలాపురం పట్టణంలో 30 సంవత్సరాల నుంచి కదిరి విజయలక్ష్మి అనే మహిళ సమాజ సేవ చేస్తూ అందరి మన్ననలను పొందింది. తన మన అనే భేదం లేకుండా తన వంతు సహాయం ఎవరు అడిగిన ముందుకెళ్లి చేస్తుండేది వైద్య పరంగా ఆమె అనుభవం ఉండడంతో అనారోగ్య పేషెంట్లకు ఇంటింటికి వెళ్లి మందులు ఇచ్చి తగిన సపర్యలు చేసేది. ఆమె సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం కమలాపురం జూనియర్ సివిల్ జడ్జి మున్సిపల్ మెజిస్ట్రేట్ కోర్టు నందు లోక్ అథాలత్ మెంబర్ కూడా నియమించారు. అనారోగ్య పరిస్థితులు తీవ్రం కావడంతో విజయలక్ష్మి మంగళ వారం తుదిశ్వాస విడిచారు. సాయినాథ్ శర్మ దగ్గర ఉండి శాస్త్రోక్తంగా అంత్య క్రియలు జరిపించారు. కమలాపురం బ్రాహ్మణ సంఘం నాయకులు నెమలి వెంకటరమణరావు టీడీపీపార్టీ జిల్లా మీడియా ఇంచార్జ్ ఇటుకులపాటి జనార్ధన రావు ప్రొద్దుటూరు కు చెందిన ప్రముఖ జ్యోతిష్యులు శ్రీనివాస్ శర్మ పాల్గొన్నారు.

ఈఆర్ఓ లాగిన్‌లో ఫారం7 జనరేట్ కావాలి- జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్



విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ముసాయిదా ఓటర్ జాబితా సవరణకు సంబంధించి ఈ నెల 13 లోగా ఈఆర్ఓ లాగిన్ లో ఫారం7 జనరేట్ కావాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ నియోజకవర్గ ఎలక్ట్రోరోల్ ఎన్రోల్మెంట్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ నుండి ముసాయిదా ఓటరు జాబితా సవరణ, రెవిన్యూ అంశాలపై ఆర్డీఓలు, నియోజకవర్గ ఈఆర్వోలు, తాసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని నియోజకవర్గ ఈఆర్వోలు ముసాయిదా ఓటరు జాబితాలో పిఎస్సి, డిఎస్సి అంశం పరిష్కారంలో భాగంగా నేటి సాయంత్రంలోగా షెడ్యూల్ చేసి రేపటికల్లా ఫారం7 జనరేట్ చేయాలన్నారు. డిసెంబర్ 20వ తేదీ నాటికి ఫారం 7 దరఖాస్తులను తప్పనిసరిగా పరిష్కరించాలని చెప్పారు. ఇందులో ఫార్మాట్ ఏ మరియు చెక్ లిస్ట్ లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలో ఇంకను 26 వేల దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాల్సి ఉందని నిర్ణీత సమయంలోగా వాటిని పరిశీలన పూర్తి చేసి పరిష్కరించాలన్నారు. డిసెంబర్ 9వ తేదీ నాటికి ఏ పోలింగ్ స్టేషన్లో ఎన్ని దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయో వాటి జాబితా తీసుకొని ప్రత్యేక శ్రద్ధతో పరిష్కార చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఓటర్ జాబితాకు సంబంధించి పిఎస్సి, డిఎస్సి ఆన్లైన్ నమోదు అంశంలో ఏదైనా సమస్య ఉంటే వాట్సప్ ద్వారా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఏడు రోజుల కంటే పైబడిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. 18- 19 సంవత్సరాల ఓటర్ల నమోదులో రాజంపేట, తంబళ్లపల్లి, మదనపల్లి లలో ప్రగతి బాగుందని మిగిలిన చోట కూడా అర్హులైన యువ ఓటర్లందరూ తప్పనిసరిగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ ఈఆర్వోలు తాసిల్దార్లు బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

రెవిన్యూ అంశాలపై సమీక్ష: జిల్లాలో పంపిణీ చేసిన అసైన్మెంట్ భూములకు సంబంధించి సదరు లబ్ధిదారుల ఈకేవైసీ వేగంగా పూర్తి చేయాలన్నారు. అలాగే అసైన్మెంట్ భూముల పునః పరిశీలన రికార్డులను త్వరగా పరిష్కరించాలని చెప్పారు. ప్రభుత్వం నుంచి సర్కులర్ రాగానే కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఇనాం భూముల డిజిటల్ సిగ్నేచర్ అంశాన్ని పూర్తి చేయాలన్నారు.

పార్టీని నమ్ముకున్నవారిపై అధిష్టానం దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎన్నో సంవత్సరాల నుంచి పార్టీ లో తెలుగు దేశం పార్టీ కార్యకర్తగా ఉన్న వారికి కూడా తెలుగు దేశం పార్టి ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వడంలో అధిష్టానం దృష్టి పెట్టాలని, జిల్లా కో న్యాయ వాదికి టిక్కెట్ ఇవ్వడంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు దృష్టి కేంద్రీకరించాలని ,న్యాయవాది గద్దె చంద్రశేఖర్ రావు తన అభిప్రాయంను వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం ఆయన పాత్రికేయులు తో మాట్లాడుతూ అధిష్టానం పార్టీ లో ఉన్న సామాన్య కార్యకర్త కు కూడా ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వడంలో ప్రతేక చొరవ చూపాలని పేర్కొన్నారు. తాను కడప ఉమ్మడి జిల్లా అయినా రైల్వే కోడూరు రిజర్వేషన్ నియోజకవర్గంలో తాను పార్టీ తరపున టిక్కెట్ కోసం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ను ,లోకేష్ బాబు ను ,రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ను త్వరలో కలిసి తన అభిప్రాయం ను తెలయ చేయ నున్న నట్లు తెలిపారు.. ప్రజలకు మెరుగైన సేవలు చేయడానికి తాను రాజకీయంను వేదిక గా ఎంచుకుని తెలుగు దేశం టిక్కెట్ కోసం ప్రయత్నం చేస్తున్న ట్లు తెలిపారు. అధిష్టానం టిక్కెట్ ఇచ్చి పోటి చేయమని ఆదేశిస్తే తాను ఓ సామాన్య కార్యకర్తగా ఎమ్మెల్యే గా పోటీ చేస్తానని చెప్పారు.

అంగన్వాడీల సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

విశాలాంధ్ర-సుండుపల్లె : అంగన్వాడీ అక్కా, చెల్లెమ్మ లకు తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు పెంచుతామన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ నీటి మీద వ్రాతలుగా మిగిలిపోయిందని, అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లు, మినీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర వ్యాపితంగా అంగన్వాడీల సమ్మె సందర్భంగా సుండుపల్లి అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీలు ఆందోళనలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 48 సంవత్సరాలుగా గర్భిణీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు అనేక సేవలందిస్తున్న కనీసం ఉద్యోగ భద్రత లేదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచలేదన్నారు . సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని, రకరకాలు యాపులు తెచ్చి అంగన్వాడీలకు పనిభారం పెంచారని ఆరోపించారు. ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ, సంధ్య, రజణి,రాంతులసి, పద్మావతి,స్వర్ణ,విజయ,శివకల, తులసి, నాగరత్నమ్మ, రేణుక అనురాధ,భారతి, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - కడప : ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ణూ్రాజఖ వై.యస్.ఆర్ కడప మరియు జిల్లా జైళ్ళ శాఖా సంయుక్తంగా 1 డిసెంబర్ "ప్రపంచ ఎయిడ్స్ దినం" పురస్కరించుకొని నెలవారీ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు 12.12.2023 కడప జిల్లా కేంద్ర కారాగారము నందు ఖైదలందరికి HIV / AIDS పైన అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని అధ్యక్షతగ జిల్లా జైళ్ళ శాఖా సూపరింటెండెంట్, ప్రకాష్ మాట్లాడుతూ ఎయిడ్స్ నిర్మూలనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ సంవత్సరం 2023 ూవ్ం జశీఎఎబఅఱఅవం ూఝుస "సంఘాలను నడిపించనివ్వండి" అనే నినాదం తీసుకు వచ్చిందని తెలిపారు. డా.పుష్పలత, డిసిఎస్ మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి ఎయిడ్స్ నిర్మూలన లో హెచ్ఐవి బాధితులకు అందించే సేవలు ఎంతో ప్రాముఖ్యత ఇస్తాయి అని హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల ప్రజల్లో అవగాహన పెంచి ప్రభుత్వం అందించే సేవలను వాటి ప్రాధాన్యత గురించి చెప్పారు.అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన వైద్య శాఖా సిబ్బంది మనోహర్ (Physiotherapis), విజయ చంద్ర (PPM Coordinator) మరియు ణూ్రాజఖ సిబ్బంది పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్: డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాం టిదని, పేద ప్రజల ఆరోగ్యాని కి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోం దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా అన్నారు. స్థానిక ఉపముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష నివాస క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన రూ. 10 లక్షల ఎల్ ఓ సి ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష మాట్లాడుతూ.... పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్రం ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి పేద వాడిని ఆదుకోవడానికి ఆరోగ్యశ్రీ పథకం వర్తించని జబ్బులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద పేదప్రజలకు ఆర్థిక సహాయం అందించి నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. కడప నగరంలో ఈ నాలుగేళ్లలో రూ 8 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయం కింద ఇంత పెద్ద మొత్తంలో పేద ప్రజలకు సహాయం అందించడం గొప్ప విషయం అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 8 మందికి పైగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద లివర్ ట్రాన్స్ ప్లాంట్ చికిత్సకు దాదాపు ఒక్కరికి 30 లక్షలు పైగా సాయం అందించ డం జరిగిందన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ ని గత పాలకుల నిర్లక్ష్యం చేసారని ఆయన తన యుడు జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి ఆరోగ్య శ్రీకి పెద్దపీట వేస్తూ 1000 రూ దాటిన ప్రతి ఒక్కరికీ, అలాగే దాదాపుగా 3400 పైగా సేవలను, ఆరోగ్యశ్రీ పథకం కిందకి చేర్చారన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షలలోపు వార్షిక ఆదాయం ఉన్న పేద,మధ్య తరగతి ప్రజలకు దాదాపు 80% మందికి పైగా ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నా మని అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ఇలాంటి ముఖ్యమంత్రి కలకాలం ఉండా లని ప్రజలు ఆశీస్సులు అందించాలని ఆకాంక్షించారు.

తొలుత కడప నగరం నబికోటకు చెందిన డి. శ్రీనివాసులు కు హైదరాబాద్ లోని స్టార్ హాస్పిటల్ నందు లివర్ ట్రాన్స్ప్లేషన్ చికిత్స నిమిత్తం రూ. 10 లక్షల ఎల్ ఓ సి ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ భాష చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇందుకు లబ్ధి పొందిన లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కలకాలం ఆయనే ముఖ్యమంత్రిగా ఉండాలని, అలాగే ఉపముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ భాష కూడా భవిష్యత్తులో ఉపముఖ్యమంత్రిగా పదవులను పొంది పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలందించాలని కోరుకు న్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రామకృష్ణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అబ్దుల్ సుబాహాన్, బండిబాబు, లబ్దిదారులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర-పులివెందుల: కాంగ్రెస్ పాలనలో వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత నిచ్చినట్లు ఆ పార్టీ పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యుడు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి తెలిపారు. పులివెందుల పట్టణం లో ప్రాంతీయ ఆసుపత్రిలో మంగళవారం వైద్య కళాశా ల సూపరిండెంట్ విగ్నేశ్వర రావు అలాగే ప్రాంతీయ ఆసుపత్రి సూపర్డెంట్ డేవిడ్ సెల్వరాజ్ లను కలుసు కున్నారు. ఆస్పత్రిలో రోగుల కు అందుతున్న సేవల గురించి, వైద్యుల సమయ పాలన తదితర అంశాలను తెలుసుకున్నారు. అక్కడే ఆయన వార్డులను కలియ తిరిగారు. వైద్య సేవల గురించి రోగులతో మాట్లా డారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యు ల కొరత లేదని,, రోగులకు కూడా అన్ని వసతులు కల్పించావని సూపర్డెంట్ లు తెలిపినట్లు తిరుపాల్ రెడ్డి వెల్లడించారు. కాంగ్రెస్ పాలనలో అమలు చేసిన రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సేవలు ద్వారా అనేకమందికి ప్రయోజనం చేకూరిందన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ఆరు సూత్రాల అమలు కార్యక్రమం తో పాటు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందిస్తారని తిరుపాల్ రెడ్డి తెలిపారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-పులివెందుల: దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటీయు డిమాండ్ చేసింది. ఆమెరకు పట్టణ పరిధిలోని ఐ సి డి ఎస్ కార్యాలయం ఎదుట మంగళ వారం సిఐటీయు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పిల్లల అభివృద్ధి పథకానికి తగినన్ని నిధులు కేటాయించకపోవడంతో ఇంకా పిల్లలలో పౌష్టికాహార లోపంతో ఉన్నారని, రకరకాల పథకాల పేరుతో మభ్యపెడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు నాణ్యమైన సరుకు సరఫరా చేయడం లేదని ఆరోపించారు. పోషకారాన్ని సరిపడా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు సకాలంలో చెల్లించడం లేదని గర్భనిలు బాలింతల ముఖాలను ఫోన్లో గుర్తించిన తర్వాతే పౌష్టికాహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం విధించిన షరతులు తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కారణంగా మహిళలు కార్యక్రమంలో ఈ ధర్నాకు సిఐటీయు పులివెందుల ఏరియల్ కార్యదర్శి గఫూర్,, ప్రాజెక్టు అధ్యక్షురాలు పద్మావతి, ప్రధాన కార్యదర్శి సలీమా ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ లు స్వప్న,కళ, మమత ,శ్రీలత, జ్యోతి, సలీమా, సుధ, పద్మ, లక్ష్మీదేవి, సుజాత, అపర్ణ, వెంగమ్మ, వెంకటలక్ష్మి, బిందు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషను పునరుద్దరించాలి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: పాఠశాలల్లో తెలుగు భాషను పునరుద్దరించాలని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. వేంపల్లెలో మంగళవారం సిపి బ్రౌన్ 139వ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రౌన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ కడపలో బ్రౌన్ గ్రంథాలయ అభివృద్ధికి రూ.6.87కోట్లు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలుగు భాషను విధ్వంసం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ కంకణంకట్టుకున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్య, వేమయ్య, ఉత్తన్న, రామకృష్ణ, అమర్‌నాథ రెడ్డి, బత్రి, నామా వినయ్, బాలం సుబ్బరాయుడు, రాఘవయ్య పాల్గొన్నారు.

ప్రజల క్షేమం కొరకే క్రీస్తు జన్మదినం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం నాగరాజు పేట స్టార్ ఫంక్షన్ హాల్ నందు కడప ఇండిపెండెంట్ పాస్టర్స్ ఆధ్వర్యంలో సమైక్య క్రిస్మస్ వేడుకలు కడప దైవజనులతో పాటు విశ్వాసులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా అమలాపురం నుంచి వచ్చిన బ్రదర్ నరేష్ కుమార్ దైవసందేశం అందించారు. అనంతరం క్రిస్మస్ కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిషప్ లు మరియు ఆరు పాస్టర్స్ అసోసియేషన్ల అధ్యక్షులు గ్రీటింగ్స్ తెలియజేశారు. ఈ సమైక్య సెమీ క్రిస్మస్ వేడుకలకు నగరం నలు మూలల నుంచి అనేకమంది భక్తులు, విశ్వాసులు, క్రైస్తవ కుటుంబాలు, దండోపదండలుగా చేరుకొని క్రీస్తు జన్మదిన వేడుక లను పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. క్రిస్మస్ సందేశాన్ని విని ప్రపంచ ప్రజల క్షేమం కొరకు ఆయా అసోసియేషన్ల సెక్రెటరీలు, కమిటీ సభ్యులు, ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ విశ్వాసులు, మహిళలు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, దైవజనులు, పాల్గొన్నారు.

పురుగు మందుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం కొనాయపల్లే గ్రామంలో విల్లోవుడ్ కెమికల్స్ లిమిటెడ్ హంకాంగ్ వారి ఆధ్వర్యంలో పురుగు మందులు, తెగులు మందులు వాడకంలో రైతులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులు పురుగు మందులు స్ప్రే చేసేటప్పుడు ముకానికి మాస్క్ చేతులకు గ్లౌజులు ధరించవలెను. అలాగే స్ప్రే చేసిన తరువాత కాళ్ళు,చేతులు శుభ్రం చేసుకోవాలి. కాలి డబ్బాలను భూమిలో పాతిపెట్టాలని రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంపెనీ సీనియర్ ఏరియా మేనేజర్ వీరా రెడ్డి,కంపెనీ సిబ్బంది తవ్వా ఓబుల రెడ్డి,వెంకట రమణ మరియు రైతులు పాల్గొన్నారు.

రూ.6లక్షలు సామాగ్రి అందజేత

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం వేముల మండలం మబ్బు చింతలపల్లి సచివాలయానికి యూసిఐఎల్ అధికారులు సుమారు రూ.6.50లక్షల సామాగ్రిని మంగళవారం అందజేశారు. ఆ మేరకు కంప్యూటర్‌తో పాటు మరిన్ని పరకరాలను సచివాలయ కార్యాలయంలో వాటిని అందజేశారు. కార్యక్రమంలో యుసిఐఎల్ డీజీఎమ్ సుమాన్ సర్కార్, మైన్ ఏజెంటు కిశోర్, చీఫ్ మేనేజరు సంజయ్ చటర్జీ, అసిస్టెంటు మేనేజరు తారకేశ్వరరావు, నారాయణస్వామి, రామాంజ, డిటిటల్ అసిస్టెంటు సాయి, సిఎస్ ఆర్ కో ఆర్డినేటరు గంగిరెడ్డి పాల్గొన్నారు.

బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ తప్పనిసరి

విశాలాంధ్ర -సుండుపల్లె : నూతనంగా వేసే లేఔట్లు మరియు నిర్మించుకునే ఇండ్లు బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ పంచాయతీలో తప్పనిసరిగా చేసుకోవాలని కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏపీవోఅధికారి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో లేఅవుట్లు బిల్డింగ్ ప్లాన్ లపై అధికారులకు కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో వేసే లేఔట్లు మరియు నూతనంగా నిర్మించుకునే ఇండ్లకు ప్లాన్ అప్రూవల్ తీసుకునే విధంగా వారికి సూచించాలని తెలియజేశారు. మండల కేంద్రంలో ఒకటి నుండి నాలుగు అంతస్తుల వరకు ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నారని అలాంటి వారికి అవగాహన కల్పించి అప్రూవల్ తీసుకునే విధంగా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శారద జేపీవో వేణు గోపాల్ ప్లానింగ్ సెక్రటరీ లు మండల పరిషత్ అధికారి రామ చంద్ర ఈవో పి ఆర్ డి సురేష్ బాబు పంచాయతీ కార్యదర్శులు సురేష్ బాబు ఆనంద్ మహీంద్రా శ్రీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

బోరుకు మరమ్మతులు చేయించిన యల్లటూరు

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల పరిధి లోని జి రెడ్డివారి పల్లి పంచాయతీ కొత్త ఇండ్లు గ్రామంలో బోరుకు తన సొంత నిధులతో జనసేన పార్టీ నాయ కులు యల్లటూరు శ్రీనివాస రాజు మరమ్మతులు చేయించినట్లు జనసైనికులు తెలిపారు. తమ గ్రామంలో బోరు ఉండని అది పురాతనం కావడంతో తాగునీటి సమస్య లేకుండా ఉండే అందుకోసం నూతన సామాగ్రిని అందించి బోరుకు మరమ్మతు లు జనసేన పార్టీ నాయకులు ఎల్లటూరు శ్రీనివాసరాజు చేయిం చినట్లు తెలిపారు. దీంతో గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు మనోహర్ ,అబ్బుల్లా, హరీష్, శంకర్ కృష్ణ, రాజా ,రామకృష్ణ పాల్గొన్నారు.

పచ్చని కాపురానికి ఆరు సూత్రాలు: కాంగ్రెస్

విశాలాంధ్ర- వేంపల్లె: పచ్చని కాపురానికి కాంగ్రెస్పార్టీ అమలు చేయనున్న ఆరు సూత్రాలు చాలని ఆ పార్టీ వైనార్టీ మండల కన్వీనరు మహబూబ్బాష అలియాస్ మాస్, మండల అధ్యక్షుడు బోరెడ్డి నరసింహారెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీ అమలు చేయని మేనిఫెస్టో కాంగ్రెస్పార్టీ అమలు చేయనుందన్నారు. ఇందుల ఆరు సూత్రాల అమలుకు అధిక ప్రాధాన్యతనిస్తా మన్నారు. రూ.500లకే వంటగ్యాస్ సిలెండరు, వ్యవసాయ పరంగా రూ.3లక్షల వరకు రుణమాఫీ, ప్రతి పేదకుటుంబానికి నెలకు రూ.1500ల ఆర్థికసాయం, ఏపీకి ప్రత్యేకహోదా, రాయల సీమకు బుందేల్కండ్ తరహాలో ప్రత్యేక ప్యాకేజీ, కడపకు ఉక్కు పరిశ్రమతో పాటు మరిన్ని అంశాలు నెరవేరుస్తా రన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విభజన అంశాలు పూర్తిస్థాయి లో అమలవుతాయని వారు స్పష్టంచేశారు.

చెక్ బౌన్స్ కేసులో రెండేళ్ల జైలు శిక్ష

విశాలాంధ్ర-పీలేరు : చెక్ బౌన్స్ కేసులో రెండేళ్ల జైలు శిక్ష విధించినట్లు అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ నీలపు గాయత్రి తీర్పు వెల్లడించారు.వివరాలు ఇలా ఉన్నాయి. పీలేరు పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త జెవి.చలపతి(పెప్సీ) పీలేరుకు చెందిన రాయల సుధాకర్ కు 3 లక్షల రూపాయలు మరియు 2 లక్షల రూపాయలు రెండు విధాలుగా అప్పు ఇచ్చారు. ఇందు నిమిత్తం రెండు చెక్కులను కూడా తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సంవత్సరాలు గడుస్తున్న తన అప్పు చెల్లించకపోవడంతో జేవీ చలపతి కోర్టును ఆశ్రయించారు. రాయల సుధాకర్ ఇచ్చిన చెక్కులు చెక్ బౌన్స్ అవడంతో రాయల సుధాకర్ కు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తున్నట్లు తీర్పు వెల్లడించారు. జెవి చలపతి తరుపున న్యాయవాది చంద్రశేఖర్ ఈ కేసును వాదించారు.

అభివృద్ధి పనులలో మరింత వేగం పెంచాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : అధికారుల సమన్వయంతో ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సూచించారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లె లోని ఎంపిపి సభాభవనంలో మండల అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై మండల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డయ్య లతో కలసి శ్రీకాంత్ రెడ్డి సమీక్షించారు. త్రాగునీటి ఎద్దడి ఏయే గ్రామాలలో నెలకొని ఉందని ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులకు శ్రీకాంత్ రెడ్డి ఆదేశించారు జె జె ఎం నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్ట్ ఏ,వి ఎల్ సి అంశాలపై చర్చించారు. మండలంలోని పాఠశాలల్లో నాడు నేడు క్రింద చేపట్టిన అభివృద్ధి పనుల లో వేగం పెంచాలని ఎంఈఓ లకు సూచించారు. కార్పోరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుచుండడంతో ఎంఈఓ లు పర్యవేక్షణ చేపట్టి ఉపాధ్యాయులకు నాణ్యమైన విద్యను అందేలా చూడాలని సూచించారు. లక్కిరెడ్డిపల్లె సిహెచ్సి లో రోగులకు మెరుగైన వసతులు కల్పించి , ఓపిని పెంచాలనీ ఇంచార్జ్ సూపరిడెంట్ భరణి కి సూచించారు. రైతులను ఏ విషయంలో తిప్పుకోకండని రెవెన్యూ అధికారులకు సూచించారు. మండలంలో ఇనాం భూములు, చుక్కల భూములు, అసైన్ మెంట్ భూములు పంపిణీ ని గ్రామాల వారీగా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మల్టిపుల్ ఖాతాలు ఎంటర్ కావడం లేదని అధికారులు ఎంఎల్ఏ దృష్టికి తీసుకురాగా సర్వే అండ్ సెటిల్ మెంట్ కమీషనర్ సిద్దార్థ్ జైన్ దృష్టికి ఫోన్ ద్వారా శ్రీకాంత్ రెడ్డి తీసుకెళ్లి వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

కరవు బృంద పర్యటనపై ఆరా: బుధవారం జరిగే కరవు బృందం పర్యటన మండలంలో ఏయే గ్రామాలలో పర్యటిస్తుందని ఆయన వ్యవసాయ, ఉద్యాన వన శాఖాధికారులనడిగి తెలుసుకున్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు దెబ్బతిన్న అంశాలను వివరించేందుకు వర్షపాతం, పంట నష్ట నివేదికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. అలాగే లక్కిరెడ్డిపల్లె మండలంలో జరుగుచున్న ఎన్ హెచ్ పనులపై ఆరా తీశారు. భూసేకరణకు సంబంధించిన పరిహారాన్ని త్వరితగతిన మంజూరు అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఉదయ్ శంకర్ రాజు, ఎంపిడిఓ వెంకట్రామి రెడ్డి,వైస్ ఎంపిపి లు సమర సింహారెడ్డి, సుబ్బరాయుడు, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, విజయ భాస్కర్, రవి ఆచారి, సాదుల్ల, ఎంపీటీసీలు దస్తగిరి, లక్ష్మీనారాయణ, జగన్ మోహన్ రెడ్డి,శంకర్ నాయుడు, సర్పంచులు సిద్దక నాగిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,ఉప సర్పంచ్ రాజారెడ్డి, వ్యవసాయ సలహా మండలి సలహా సభ్యుడు దిన్నెపాడు రవిరాజు, గజేంద్రా రెడ్డి, మాజీ సర్పంచులు కొండా ప్రసాద్ రెడ్డి, వెంకటాద్రి నాయుడు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసీపీదే అధికారం: మంత్రి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసీపీదే అధికారం జగన్మోహన్రెడ్డి ముఖ్య మంత్రి కావడం తథ్యమని సోషల్ వెల్ఫేర్శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. మంగళవారం సామాజిక సాధికార బస్సుయాత్ర సందర్భంగా ఆయన ఒంటిమిట్ట కోదండరాముడిని దర్శించుకున్నారు. ఆయనకు ఒంటిమిట్ట మండల వైసీపీ నాయకులు రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, గంగపేరూరు సర్పంచ్ ప్రతినిధి కూండ్ల ఓబుల్రెడ్డి, గొల్లపల్లె సర్పంచ్ దున్నూతల లక్ష్మీనాథరెడ్డి, కొండమాచు పల్లె సర్పంచ్ శివనారాయణలు స్వాగతం పలికారు. వారితో పాటు ఆలయఅధికారులు, వేద పండితులతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం మూల విరాట్ కు ప్రత్యేక పూజలు చేశారు. వారికి వేదపండితులు స్థలపురాణం, రామాలయ చరిత్ర క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, గంగపేరూరు సర్పంచ్ ప్రతినిధి కూండ్ల ఓబుల్రెడ్డి, గొల్లపల్లె సర్పంచ్ దున్నూతల లక్ష్మీనాథరెడ్డి, కొండమాచు పల్లె సర్పంచ్ శివనారాయణ, ఒంటిమిట్ట ఎస్ఐ మధుసూదన్రావు, వారి సిబ్బంది, పెద్ద ఎత్తున వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అద్భుతకట్టడం కోదండరామాలయం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : దక్షిణ భారతదేశంలోనే అద్భుతకట్టడం ఒంటిమిట్ట కోదండరామాలయం అని ఢిల్లీ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సీనియర్ ఐఏఎస్ అధికారి అజయ్కుమార్ నెహ్రూ అన్నారు. మంగళవారం ఆయన ఒంటిమిట్ట కోదండరాముడిని దర్శించారు. ఆయన ఆలయ మర్యాదల ప్రకారం ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆయన మూలవిరాట్కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం టీటీడీ అధికారులు ఆయనకు దుశ్శాలువతో గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి అద్భుత కట్టడం ఎన్నడూ చూడలేదని ఉత్తరాది కట్టడాలు వేరే దక్షిణాది కట్టడాలు వేరేనని ఈ దక్షిణాది కట్టడాన్ని రాతితో మెలుస్తారని అద్భుత శిల్ప సంపద అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల విద్యాధికారి ఎంఈఓ వెంకటసుబ్బయ్య, పెద్ద ఎత్తున అధికారులు పాల్గొన్నారు.

సామాజిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి) చేపట్టిన బస్సు యాత్ర అన్ని నియోజకవర్గ కేంద్రాలలో విజయవంత మైందన్నారు. రాజంపేటలో కూడా కనివిని ఎరగని రీతిలో ప్రజలం దరూ పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తండ్రికి మించిన తనయుడుగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీ నేతలు ఇన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా అంతిమంగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తారన్నారు. అంతకుముందు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యోగేశ్వర్ రెడ్డి, ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, మందరం వేణుగోపాల్ రెడ్డి, పసుపులేటి సుధాకర్, దండు గోపి, దాసరి పెంచలయ్య, వడ్డే రమణ, వడ్డే శ్రీనివాసులు, ఉమామహేశ్వర్ రెడ్డి, కూండ్ల రమణారెడ్డి, రాము యాదవ్, సుబ్బరామిరెడ్డి, జావిద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

జగనన్న ఆశయం కోసం మహిళలు నీరాజనం

విశాలాంధ్ర- సిద్దవటం : సిద్దవటం మండలం నుండి సామాజిక సాధికార బస్సు యాత్రకు భాకరాపేట, మిట్టపల్లి, పేరయ్యగారిపల్లి తదితర గ్రామాల నుండి జగనన్న ఆశయం కోసంమహిళలు ఉపాధి హామీ కూలీలు, డ్వాక్రా అక్కచెల్లెమ్మలు స్వచ్ఛందంగా వస్తున్నారని మాజీ మార్కెట్ చైర్పర్సన్ ఏ కుల రాజేశ్వరి రెడ్డి తెలియజేశారు. జగనన్న ఆశయం కోసం, నవ రత్నాల కోసం మహిళలు ముందడుగు వేశారని ఆమె అన్నారు మండల పరిధిలో ఎక్కడ చూసినా కూడా స్వచ్ఛందంగా మహిళలు వచ్చి సామాజిక సాధికార బస్సు యాత్రకు తరలి వెళ్తున్నారని ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి, ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి సిద్దవటం మండల వైసీపీ ఇన్చార్జ్ మధుసూదన్ రెడ్డి ఇన్చార్జి మంత్రులు అందరూ వస్తున్నారని రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలంటే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆదరించాలని నవరత్నాల్లో భాగంగా ఒక అడుగు ముందుకేసి చెప్పిన వాగ్దానం ప్రకారం ప్రతి ఇంటికి అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే సాధ్యమవుతుందని మాజీ మార్కెట్ చైర్మన్ ఏ కుల రాజేశ్వరి రెడ్డి తెలియజేశారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని తెలియజేశారు.

ప్రజలకోసం పనిచేసే నాయకున్ని ఎంచుకోండి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రజల కోసం పనిచేసే నాయకున్ని ఎంచు కోవాలని మండల అధ్యక్షులు చిలెకంపల్లె వీరనారాయణరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ముడమాలలో స్థానిక సర్పంచ్ పెద్దిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శీలం రామగురివిరెడ్డిల ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్కు జగన్ మళ్లీ ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ 2019లో ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ మోహన్రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో భాగంగా నవరత్నాల కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలనే ఇచ్చిన హామీల్లో భాగంగా ఈరోజు సంక్షేమపథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల జేసీఎస్ కన్వీనర్ రాజానాయుడు, జోగయ్య, ఆలీవర్, కొనుకొండు నరసింహులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, గృహసారథులుతదితరులు పాల్గొన్నారు.



బాలల హక్కుల పరిరక్షణలో భాగమవుతాం

విశాలాంధ్ర-మదనపల్లి: స్వచ్ఛందా సేవా సంస్థ ప్రతినిధులైన డాక్టర్ జి.వి.ఎస్ బాబు కవిత రాణి, తాలుక పోలీస్ స్టేషన్ సిఐ శేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థజ్ఞాపికను బహుకరించారు. నేటి సమాజంలో నిరాదరణకు గురైన పిల్లలు ఎంతోమంది ఇంకా కూడా బడికి దూరంగా పనిలోకి వెళుతూ ప్రమాదకర వృత్తుల్లో మగ్గిపోతున్నారు. అటువంటి బాలల పరిరక్షణకై గత 22 సంవత్సరాలుగా చైతన్య స్వచ్ఛందసేవా సంస్థ తన వంతు ప్రయత్నం చేస్తుందన్నారు. తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ శేఖర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని వారి హక్కులకు బంగం వాటిల్లితే రాజీ పడే ప్రసక్తే లేదని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ పోలీస్ శాఖ నుంచి ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ జివిఎస్ బాబు జనరల్ సెక్రెటరీ కవిత రాణి సిఐ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

జన్మదిన వేడుకల్లో జడ్పిటిసి, ఆర్బికే ఛైర్మన్

విశాలాంధ్ర-గుర్రంకొండ: గుర్రంకొండ మండల ఆర్ బి కే చైర్మన్ జయచంద్రారెడ్డి మన వరాలు హాసిక జన్మదిన వేడుకలు మంగళవారం మదనపల్లి రామ తులసి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో గుర్రంకొండ జడ్పిటిసి సమీన్ ముక్తియార్ పాల్గొని హాసికా ను ఆశీర్వదించారు అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి పేదలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ హరీష్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే లక్ష్మీ దేవమ్మ, దమ్మలపాటి రమేష్ , చర్లంపల్లి నరసింహారెడ్డి సాఫ్ట్వేర్ కార్యనిర్వాహకులు మురళి, నడిమికండ్రిక వైఎస్ఆర్సిపి నాయకులు రాజశేఖర్ నాయుడు, ఈనాయత్. పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఆదరించండి: రెడ్డి సాహెబ్

విశాలాంధ్ర-మదనపల్లి: వెంగం వారిపల్లి పంచాయతీ బాలేపల్లి గ్రామంలో మంగళవారం మదనపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ రెడ్డి సాహెబ్ పర్యటించారు. మగ్గం కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే తుఫాను కారణంగా వరి పైర్లు మడులలోనే పడిపోయి, మాగ్గిపోవడంతో రైతులు చాలా నష్టపోయారు. కొద్దో గొప్పో చేతికొచ్చిన పంట తినడానికి పనికిరాని విధంగా చెడిపోయిన పంటను చూస్తే చాలా బాధగా వుందన్నారు. ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల కష్ట సుఖాలకు మేమున్నాం అని భరోసా ఇస్తూ, మదనపల్లి నియోజకవర్గంలో ముందుకు పోతోంది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముబారఖాన్ తో పాటు మదనపల్లి మండల అధ్యక్షులు వై సురేంద్ర రెడ్డి, నాగరాజు, చలపతి, మహమ్మద్ అలి, పాలేటి, భద్రయ్య, శ్రీరాములు, షామీర్ ఇంకా చాలా మంది నాయకులు పాల్గొన్నారు.

కాబోయే అమ్మలకు ఆరోగ్య పరీక్షలు: డాక్టర్. రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: గర్భిణీలు ప్రతినెల తొమ్మిదవ తేదీన పిహెచ్సిలో ఆరోగ్య పరీక్షలు విధిగా చేయించుకొని సురక్షిత మాతృత్వంకు చేయూత ఇవ్వాలని డాక్టర్ రమేష్ రెడ్డి గర్భిణిలను కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తలుపులలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు వ్యాధుల నిర్ధారణకు, రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్,అల్బుమిన్,గ్రూపింగ్, మధుమేహం మరియు అధిక రక్తపోటు మొదలగు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేసి సూచన సలహాలిచ్చారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న దూరప్రాంత గ్రామీణ గర్భిణీ లకు తలుపుల నివాసి నీళ్ల రామ్మోహన్ 28 మంది గర్భిణీలకు బ్రెడ్లు పాలు పండ్లు పంపిణీ చేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కుసుమ, ఏఎన్ఎం నాగవేణి, పాముల్నీసా, సిహెచ్ఓ కుముదా, ల్యాబ్ టెక్నీషియన్ కుమార్, స్టాఫ్ నర్సులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు దేవాలయాలలో చోరీలు

విశాలాంధ్ర - మైదుకూరు : కాజీపేట మండలంలోని నాగేశ్వరుని కోన కాశిరెడ్డి నాయన దేవాలయము మరియు భూమయ్య పల్లె భీమలింగేశ్వర ఆలయం పుల్లూరు అంకాలమ్మ దేవాలయంలో ఒకేరోజు మూడు చోట్ల చోరీ సుమారు 30 వేల నుంచి 40 వేల వరకు ఉండి డబ్బులు దొంగలు కాజేసినట్టు సమాచారం కాశి నాయన ఆశ్రమం దొంగిలించిన హుండీలను తెలుగంగ సమీపంలో మూడు వదిలేసి మరొకటి తీసుకెళ్లినట్టు నిర్వాహకుల సమాచారం తెలిపారు.

శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తరలిరండి

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్ : నీటికోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులు గుర్తించి సముద్రాల లాంటి చెరువులు త్రవ్వించి నీటి నిల్వలు చేసి ప్రజలను ఆదుకున్న మహా రాజు, రత్నాలను రాశులుగా పోసి అమ్మిన ఘన చరిత్ర కలిగిన విజయ నగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయలు అందరివాడు అని బలిజ జేఏసి నాయకులు పేర్కొన్నారు. మదనపల్లె మండలం పుంగనూరు రోడ్డు బసినికొండ వై జంక్షన్ నందు మంగళవారం శ్రీకృష్ణ దేవరాయలు కాంస్య విగ్రహ ఆవిష్కరణ పోస్టర్ ను బలిజ జేఏసి ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈనెల 17న నిర్వహించే శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బలిజ కులస్తులు, అభిమానులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలంటూ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక పుంగనూరురోడ్డులోని వై జంక్షన్ వద్ద విగ్రహావిష్కరణ పనులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలిజ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహావిష్కరణతో ఏళ్లనాటి బలిజల కళ నెరవేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్ బాషా, చిత్తూరు ఎమ్మెల్యే జంగాలపల్లె శ్రీనివాసులు, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, టీటీడీ మాజీ సభ్యులు పోకల అశోక్ కుమార్, కర్ణాటక నుంచి జయరామయ్య తోపాటు ఇతర ముఖ్య నేతలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి బలిజ కులస్తులు పెద్దసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలంటూ నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ జేఏసీ నాయకులు వైయస్ మునిరత్నం, కత్తి రాజు, నాగరాజు, ఆంజనేయ ప్రసాద్, బీవీ రమణ, ఆకుల కృష్ణమూర్తి, చంద్రశేఖర్, అందే శివప్రసాద్, ప్రసాద్, జయరాం, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నవంబర్ నెల 24 తారీకు నుండి వికసిత భారత్ సంకల్పయాత్రను ప్రారంభించిందని బిజెపి కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు తెలిపాడు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి అనేక సంక్షేమ పథకాలు ప్రచార కార్యక్రమంలో భాగం గా ఈనెల 24వ తారీఖు నుండి అట్లూరు మండలంలో ప్రారంభించి గోపవరము, బద్వేలు,బి కోడూరు మండలాల్లో ఈ యొక్క కార్యక్రమం జరుగుతూ ఉంది. ఈ యొక్క కార్యక్ర మానికి మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి నోడల్ ఆఫీసర్గా వ్యవహ రిస్తాడు. ఆ గ్రామ సర్పంచ్ తో సహా అన్ని విభాగాల ప్రభుత్వ అధికా రులు పాల్గొంటారు. వారందరూ కూడా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న టువంటి సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు సవివరంగా వివరిస్తారు. ఈ యొక్క కార్యక్రమం రేపు పోరుమామిళ్ల మండలంలోని పులివీడు గ్రామంలో ప్రారంభిస్తారు. ే ప్రభుత్వ అధికారుల ద్వారా జరగబోయే యొక్క కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని వాస్తవ పరిస్థితులు తెలుసుకోవాలని బిజెపి కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు ప్రజలను కోరారు.

జగన్ కు ఓటమి భయం

అభ్యర్థుల మార్పే నిదర్శనం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది. అందుకే అభ్యర్థులను మార్చుతున్నారు. నిన్న ప్రకటించిన 11 మంది ఇంచార్జుల్లో ఒక్కరూ కూడా గెలిచే పరిస్థితి లేదు. ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజక వర్గానికి నాయకులను మార్చినంత మాత్రాన జగన్ రెడ్డి తలరాత మారదు. దగాకోరు జగన్ రెడ్డి పాపం పండింది. జగన్ రెడ్డి అవినీతి, అక్రమాలు పైన మీద ఇప్పటికే ప్రజలు పీకలు దాకా కోపంతో ఉన్నారు. మన భవిష్యత్తుకు గ్యారెంటీతో వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డిని ప్రజలు ఇంటికి పంపడం కూడా గ్యారెంటీ. వైఎస్సార్సీపీ 11 మంది ఇంచార్జుల్లో ముగ్గురు మంత్రులు ఉన్నారు. ఇప్పటి వరకు వైసీపీ నాయ కులు చేసినదంతా ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను దోచుకోవడం, వారిని భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి వేయడం. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా నాటకాలు ఆడిన వైసీపీ ప్రభుత్వం. అభివృద్ధి మాత్రం శూన్యం.

పోలీసులకే రక్షణ లేకుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి...?

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సిఐ అనిల్ కుమార్పై దాడిని తీవ్రం గా ఖండిస్తున్నాం అని శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కడప నగరంలో రోజురోజుకు శాంతి భద్రతలు కరువయ్యాయి. జగన్ ప్రభుత్వంలో రక్షణ కల్పించాల్సిన పోలీసులకే రక్షణ లేకుండా పోయింది. వైసిపి గుండాలు పోలీసులను కొడ్తుంటే కేసులు కూడా పెట్టలేని పరిస్థితి లో జగన్ ప్రభుత్వం ఉంది. సీఎం పేషీ లోనీ అధికారులు కేసులు పెట్టనియకుండ పోలీసుల పై అధికారి పై ఒత్తిడి తెచ్చారు. కడప నగరంలో రోజురోజుకు శాంతి భద్రతలు దిగజారుతున్నాయని చివరకు పోలీస్ అధికారులపైనే దాడులు చేసే టంత బరితెగింపు అధికార పార్టీ నేతల మాటున జరుగుతుండడం దారుణమ న్నారు. వైసీపీ నేతల కనుసన్నల్లో అసాంఘిక, అరాచక శక్తులు, భూకబ్జా కోరులు పేట్రేగి పోతున్నారని అన్నారు. సిఐ అనిల్ కుమార్ పై దాడి చేసి రెండు రోజులు అవుతున్నా నిందితులను కఠినంగా శిక్షించడంలోనూ జిల్లా పోలీసు యంత్రాంగం వైఫల్యం చెందిందన్నారు. కడప నగరంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కా కుండా నిందితులను కఠినంగా శిక్షించాలని పత్రిక ద్వారా జిల్లా ఎస్పీకి మనవి చేస్తున్నాను.

జగన్ను విమర్శించే స్థాయి లోకేష్ లేదు

వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శించే సాయి లోకేష్ కు లేదని వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ అన్నారు. మంగళవారం వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాధనం దోచుకున్నారని లోకేష్ అవాస్త వాలు ప్రచారం చేయడం దారుణం అన్నారు. స్కిల్ స్కామ్ లో ప్రజాధనాన్ని దోచుకుని జైలు పాలు అయింది ఎవరో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసు అన్నారు. 14 ఏళ్ల టిడిపి పాలనలో దోచుకోవడం, దాచుకోవడం, పంచుకోవడం తప్ప ప్రజలకు మేలు చేసింది ఏమీ లేదన్నారు. వైయస్ జగన్ సీఎం అయిన తర్వాత ప్రజాధనాన్ని నేరుగా ప్రజలకే చేరవేస్తున్నారని, ఇందులో ఎలాంటి లంచాలకు, అవినీతికి దళారులకు ఆస్కారం లేదన్నారు. ఏపీలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయి అన్నారు. టిడిపి మునిగిపోయే నావ అని, టిడిపి నాయకులు బురద చల్లిన ఆ మరక వైయస్ జగన్కు అంటుకోదని తెలిపారు.

నీటి గుంటలో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-మదనపల్లి : నిమ్మనపల్లె మండలం బాహుదా కాలువ నీటి గుంటలో పడి చౌడేపల్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. ఘటనకు సంబంధించి నిమ్మనపల్లి ఎస్ఐ రామకృష్ణ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చౌడేపల్లి చెందిన కే నాగేశ్వరరావు కుమారుడు కే విజయ్ చంద్ (38) నిమ్మనపల్లి మండలం, కొత్తపల్లికి చెందిన కే వెంకటమ్మ అలియాస్ ప్రసన్న ను 12 ఏళ్ల క్రితం వివాహం చేసుకున్నారు. వీరికి లిల్లీజాస్మిన్ 11, సుభాష్(10) ఉన్నారు. కాగా విజయ్ చంద్ చౌడేపల్లి పోస్ట్ ఆఫీస్ లో జిడిఎస్ గా పనిచేసేవాడని గత కొన్ని సంవత్సరాలుగా సైకాలజీ కల్ వ్యాధితో బాధపడేవాడు ఇతన్ని తిరుపతికి చెందిన మానస్ క్లినిక్ నందు వైద్య పరీక్షలు అందించేవారని మృతదేహాన్ని పరిశీలించిన ఎస్సై రామకృష్ణ తెలిపారు. విజయ్ చంద్ సోమవారం రాత్రి ఇంటికి రాకపోవడంతో మంగళవారం ఉదయాన్నే బహుద నది కాలువ నందు నీటిలో పడి మృతి చెందినట్లు భార్యా బంధువులు గుర్తించారని తెలిపారన్నారు. మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి మార్చురీకి తరలించారు. ఎస్సై రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మార్నింగ్ విజిట్‌లో కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ మార్నింగ్ విజిట్‌లో భాగంగా కాగితాల పెంట ప్రాంతంకు సంబంధిత ఇంజనీరింగ్ విభాగ అధికారులు మరియు శానిటేషన్ విభాగా అధికారులతో కలిసి పరిశీలించారు. కాగితాల పెంట ప్రాంతం నందు పారిశుద్ధ్య కార్మికుల యొక్క హాజర పట్టికలను పరిశీలించారు అనంతరం పారిశుధ్య కార్మికులకు కేటాయించిన యూనిఫామ్ తప్పనిసరిగా ధరించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా హెల్త్ ఆఫీసర్‌కి ఆదేశాలు జారీ చేశారు. ఇంటింటి చెత్త స్వీకరణ చేయు క్లాప్ వాహనాలు 700 కిలోల పైగా చెత్తను స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని సానిటేషన్ విభాగ అధికారులకు సూచించారు. ప్రతిరోజు ఇంటింటి చెత్త స్వీకరణ వద్ద శాతం జరిగేలా చర్యలు తీసుకుంటూ క్లాప్ వాహనం యొక్క మూడు ట్రిప్పులు తిరిగేలా తగిన ప్రణాళికలను తీసుకోవాల్సిందిగా సానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారం నాడు ఈ యొక్క క్లాప్ వాహనాలు నాలుగు ట్రిప్పులు తిరిగేలా చర్యలు తీసుకోవా ల్సిందిగా అధికా రులకు ఆదేశించారు. చెత్త స్వీకరణ అనంతరం సెగ్రిగేషన్ జరుగుటకు తగిన నమూ నాలను చేయవలసిందిగా అధికా రులకు సూచించారు. పర్మినెంట్ కార్మికులు అందరు కూడా వారి యొక్క చేతికి గ్లోవ్స్ ధరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

ఏపీఐసీ జెడ్ ఎం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పీలేరు:- అన్నమయ్య జిల్లా ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నాగరాజు మంగళవారం పీలేరు ఏపీఐఐసీ భూములలో ఆటోనగర్‌కు సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థు లతో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా జెడ్ ఎం మాట్లాడుతూ 69 అప్లికేషన్లను స్టేట్ కమిటీ తిరస్కరించినట్టు వీటిలో ఒకే తరహా వ్యాపార ప్రాజెక్టు వర్క్ ని అప్లై చేయడంతో తిరస్కరించినట్టు తెలిపారు. కొంతమంది అర్జీదారులు తెలిసి,తెలియక అవగాహన లేని ఆడిటర్ తో ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయించడం వల్ల అధిక మొత్తంలో అప్లికేషన్లు తిరస్కరణకు గురి అయినట్లు తెలిపారు. వీరిలో నిజమైన ఆటోనగర్ పైనే జీవనం సాగించే వారి అయితే తిరిగి దరఖాస్తు చేసుకుంటే విచారణ జరిపి అట్టివారికి న్యాయం చేస్తామని కచ్చితంగా వారికి భూ కేటాయింపులు జరుగుతాయని తెలిపారు. అధిక మొత్తంలో కనీసం వారు అప్లై చేసుకున్న దరఖాస్తు వివరాలు కానీ ఫోన్ నెంబర్లు గాని వారివి లేకపోవడం గమనార్హం. అధిక సంఖ్యలో బినామీలకు భూమి పొందాలని దురుద్దేశంతోనే కొంతమంది తప్పుడు సమాచారంతో దరఖాస్తు చేశారని అట్టి వారిని గుర్తిస్తామని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో జోనల్ మేనేజర్ తో పాటు డిప్యూటీ జోనల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి, డిపిఓ సురేష్ బాబు, శేఖర తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగన్ రావాలి ప్రజలు సుఖశాంతులతో ఉండాలి

రాష్ట్ర ఎం.డి.సి డైరెక్టర్ హరీష్ రెడ్డి

విశాలాంధ్ర-వాల్మీకిపురం: వాల్మీకిపురం మండలం మేకలవాండ్లపల్లిలో గుంటి గంగమ్మ జాతర లో భాగంగా రాష్ట్ర ఏపీ ఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డిసోమవారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు వైసిపి నాయకులు కార్యకర్తలు పూలమాలలతో మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. దుశాలలతో సన్మానించారు. మహిళలు మంగళ హారతులు అందించారు.ప్రత్యేక పూజల అనంతరం ఆలయ నిర్వాహకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ముఖ్యమంత్రి మరోసారి జగన్మోహన్ రెడ్డి కావాలని అమ్మవారిని కోరుకోవడం జరిగిందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి తమ వంతు సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలతో ఆప్యాయంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో మంచి పనులు చేసిన జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నరసింహులు, చంద్రశేఖర్, చెన్నప్ప, శ్రీరాములు, రమేష్, గంగులప్పా, లక్ష్మీనారాయణ రెడ్డి, ఓరుగంట రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడి సమస్యలను నెరవేర్చాలని ధర్నా

విశాలాంధ్ర- వాల్మీకిపురం: అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద మండల వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి సమస్యలు నివేదిస్తున్న పట్టించుకోలేదని సమ్మెకు పిలుపునిచ్చామని అయినా స్పందన లేదని తమ బాధలు వర్ణనాతీతమని వాపోన్నారు. వేతనాలు పెంచాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు జీవి చంద్రావతి, శారద, సంపూర్ణ, కే అమ్మాజీ, గులాబ్ జాన్, లక్ష్మీ నరసమ్మ, భూకైలేశ్వరి, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ అవినీతిపై విచారణ జరపాలి

ప్రజా సంఘాల నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-పీలేరు: గత కొన్ని నెలలుగా కే.వి. పల్లి మండలంలో దళితుల సమస్యలు పెరిగిపోతుండడంతో పట్టించుకోని తహశీల్దార్ నిర్లక్ష్యం పై ఈనెల 16న ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన ధర్నా కార్యక్రమం చేస్తామని దళిత ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన కే.వి. పల్లి మండలంలో దళిత సమస్యల పై పరిష్కారం కోసం తహసిల్దార్ని కలిసి దళితులకు సంబంధించినటువంటి పలు సమస్యలు ఎక్కువగా ఉన్నందువలన పరిష్కారం కోసం తాసిల్దార్‌ని కలిసి మండలంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ మీటింగు మరియు సివిల్ రైట్స్ డే జరిపి దళితుల సమస్యలను పరిష్కరించమని విజ్ఞప్తి చేయగా సదరు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ మీటింగ్ మండలంలో కాదు డివిజన్ స్థాయిలో జరుగుతుంది. మీరు అక్కడికి వెళ్లి మీ సమస్యలు చెప్పుకోండి అని అవమానించి దళితులను బయటకు నెట్టేశారు. వెంటనే దళిత సంఘాల నాయకులు ముల్లంగి చంద్రయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నటువంటి దళితుల నాయకులు అందరిపై తాహసిల్దారు కేసులు పెట్టించారు.మండలంలో దళితుల సమస్యలు భూ సమస్యలు, స్మశానవాటికలు, జనన మరణ ధ్రువపత్రాలు, గ్రామకంఠ నివాస స్థల సర్టిఫికెట్ వీటన్నింటిపై ఐదు నుంచి పదివేల రూపాయలు వసూలు చేస్తున్నారు డబ్బులు ఎవరు ఇస్తే వారికి మటుకే పనులు చేస్తున్నారు. అదేవిధంగా జగనన్న భూపంపిణీ పథకంలో నిజమైన భూమిలేని నిరుపేద దళితులకు న్యాయం జరగడం లేదు. దళితులకు సంబంధించి డీకేటి భూములు 20 ఏళ్లు పైబడినటువంటి భూములకు ఒరిజినల్ భూములు చేయడానికి 20 వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇందులో కూడా మా దళిత ప్రజలకు అన్యాయం జరుగుతా ఉంది. పై విషయాలన్నింటిపై కలెక్టర్ మరియు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కే .వి పల్లి లో జెసి మరియు ఆర్డీవో కి ఫిర్యాదు చేసిన ఎలాంటి స్పందన లేదు. మా దళితుల నాయకులకు పై అధికారులు స్పందించని కారణంగా గడపగడపకు కార్యక్రమంలో కే .వి. పల్లి హెడ్ క్వార్టర్ లో ఎమ్మెల్యే కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. అయినప్పటికీ ఎలాంటి స్పందన లేదు కావున దీనికి నిరసనగా దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 16న శనివారం ఉదయం 11 గంటలకి నిరసన కార్యక్రమం చేపడతామని తెలియజేశారు. అదేవిధంగా కే .వి. పల్లి మండల తాసిల్దార్ అవినీతి పై వెంటనే విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అలా తీసుకొని ఎడల అన్ని ప్రజా సంఘాలని కలుపుకొని జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు ముల్లంగి చంద్రయ్య, %వీ౹రా% రాష్ట్ర నాయకులు .సుధాకర్ బాబు, జిల్లా నాయకులు. ప్రేమ్ కుమార్, సీనియర్ నాయకులు కిన్నెర తిమ్మయ్య,కొత్తపేట ప్రసాద్, నిరంజన్ ఉసురుపాటి బ్రహ్మయ్య రాష్ట్ర కో కన్వీనర్ పివి రమణ,రమణ మాలమహానాడు రాష్ట్ర నాయకులు సుభాష్,మల్లికార్జున,పార్థసారథి, మాలమహానాడు ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు గుర్రం నారాయణ, రాయలసీమ జిల్లాల ఇంచార్జి రామాంజులు, సెల్ మోర్చ జిల్లా అధ్యక్షుడు .పురుషోత్తం,పీలేరు నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు తాతయ్య, పల్లి మండల అధ్యక్షుడు రామాంజులు పాల్గొన్నారు.

థియరీ,సప్లమెంటరీ పరీక్షల రెమ్యూనరేషన్ కు మోక్షం ఎప్పుడో...?

విశాలాంధ్ర-పీలేరు:థియరీ, సప్లమెంటరీ పరీక్షల రెమ్యూనరేషన్ కు మోక్షం ఎప్పుడో...?అని పలువురు చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు బహిరంగానే చర్చించుకోవటం విశేషం. ఈ ఏడాది ఫిబ్రవరి మాసంలో ఇంటర్మీడియట్ బోర్డు ప్రాక్టికల్స్ పరీక్షలు తరువాత మార్చి నెలలో థియరీ పరీక్షలు, మే నెలలో సప్లిమెంటరీ పరీక్షలను ఇంటర్మెట్ బోర్డు నిర్వహిం చారు. ఈ పరీక్షలలో ఆయా అధ్యాపకులు చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులుగా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించారు. అయితే ఇప్పటికీ 9 నెలలు కావస్తున్న అధ్యాపకులకు రెమ్యూనరేషన్ చెల్లించకపోవడం శోచనీయం.రానున్న 2024 మరోసారి ఫిబ్రవరిలో మార్చిలో యధా విధిగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు చీఫ్ సూపరింటెండెంట్ లకు మరియు డిపార్ట్మెంటల్ అధికా రులకు వారికి రావలసిన రెమ్యూనరేషన్ ఇంతవరకు చెల్లించకపోవడం మరియు విధులు నిర్వహించిన ఇన్విజిలేటర్లకు (టీచర్స్)కూడా ఇంతవరకు చెల్లించక పోవడం విచారకరమని పలువురు అధ్యాపకులు చర్చించుకోవడం విశేషం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు గైకొని వారికి రావలసిన రెమ్యూనరేషన్ చెల్లించాలని కోరుతున్నారు.

మాతృ మరణాల గురించి సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-కడప : కడప నగరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె నాగరాజు ఆధ్వర్యంలో మాతృ మరణంలా గురించి సమీక్ష సమావేశం నిర్వహించబడినది. దువ్వూరు, కామనూరు, కలసపాడు ,వనిపెంట మరియు కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సంభవించిన మాతృ మరణం లకు గల కారణములను విశ్లేషించి మాతృ మరణాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవలసినదిగా జిల్లా వైద్య మరి ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు ఆదేశించారు. ఈ సమావేశమునకు డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ హిమ దేవి, గైనకాలజీ హెచ్ ఓ డి డాక్టర్ లక్ష్మీ సుశీల, గైనకాలజిస్ట్ డాక్టర్ రాఘవేంద్ర ప్రసాద్, జనరల్ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బాలసుబ్రమణ్యం,రిమ్స్ వారు మరియు డాక్టర్ శివప్రసాద్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో జమ్మలమడుగు అరుణకుమారి ,డిపిహెచ్ఎన్ మరియు మాతృ మరణం సంభవించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్స్, సూపర్వైజర్స్, ఏఎన్ఎమ్స్, ఆశ ,అంగన్వాడి వర్కర్స్ మరియు మరణించిన వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

పీలేరు సబ్ జైలుకు టీవీ వితరణ

విశాలాంధ్ర-పీలేరు:-పీలేరు సబ్ జైలుకు ప్రముఖ సాయి దంత వైద్యశాల డాక్టర్ రామ్మోహన్ రెడ్డి 14 వేల రూపాయలు విలువగల టీవీని వితరణ చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఖైదీలలో సత్ప్రవర్తన తో పాటు మానసిక ఉల్లాసానికి వినోదానికి కాస్త ప్రశాంతంగా ఉండేందుకు రామ్మోహన్ రెడ్డి టీవీ వితరణ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. క్షణికావేశంలో చేసిన నేరాలకు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు తద్వారా మనసుకు కాస్త ఉల్లాసంగా ఉండేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు సబ్ జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు టీడీపీ బాబుష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ప్రచారం

విశాలాంధ్ర-పీలేరు: నేడు టీడీపీ బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ప్రచారం నిర్వహిస్తున్నట్లు పీలేరు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు వి.శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. నేడు బుధవారం ఉదయం 8 గంటలకు తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గం అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలోభాగంగా పీలేరు టౌన్ మదనపల్లి రోడ్డు రైల్వేగేట్ దగ్గర నుండి ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు, తెలుగు దేశంపార్టీ క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, బూత్ ఏజెంట్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, టిడిపి అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు టిడిపి శ్రేణులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

రాయలసీమ స్త్రీల సాహిత్యంపై సింపోజియం

విశాలాంధ్ర-కడప వైవీయూ : కేంద్ర సాహిత్య అకాడమి, న్యూఢిల్లీ , యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప సంయుక్త నిర్వహణలో 'నారీ చేతన' పేరుతో 'రాయలసీమ స్త్రీల సాహిత్యం' అనే అంశంపై సింపోజియం ఈనెల 13వ తేదీ వైవియూలోని 'మొల్ల సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ట్లు సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి సభ్యులు ఆచార్య ఎం. ఎం. వినోదిని వెల్లడించారు. ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, విశిష్ట అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య హాజరవుతున్నారని తెలిపారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు ఆర్ రాజేశ్వ మ్మ "రాయలసీమ ప్రాచీన రచయిత్రులు" అనే అంశంపై మాట్లాడుతారన్నారు. నెల్లూరులో చెంఘదిన రచయిత వి. ప్రతిమ "రాయలసీమ కథా రచయిత్రులు- కథలు" అనే అంశంపై, హిందూపూర్ ఎస్.ఎస్. పి. ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. ప్రగతి "రాయలసీమ ఆధునిక కవయిత్రులు- కవిత్వం" అనే అంశంపై ఉపన్యసిస్తారని తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండు పల్లి మండల పరిధిలోని మాచిరెడ్డిగారిపల్లి గ్రామపంచాయతీ. రెడ్డివారి పల్లికు చెం దిన రేపన రామయ్య, భార్య వెంకట లక్ష్మమ్మ రాత్రి అనారోగ్యం మృతి చెందారు. ఈ విషయం తెలుసు కున్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కళ్లే.రెడ్డప్ప దహన కార్యక్రమాలకు ద్వారా 5000 రూపాయలు రెడ్డివారిపలికి చెందిన కురవపల్లి రవి 1000 రూపాయలు ముదుంపాడు గ్రామ పంచాయతీకి చెందిన. పసుపులేటి నాగార్జున,2000 సుధాకర1000 సహదేవ 500 రెడ్డి శేఖర 500 అందచేయ డం జరిగినది. ఈ కార్యక్రమంలో సుండుపల్లి తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ నాయకుడు దప్పేపల్లి చంద్రమౌళి. ఎస్టి పార్లమెంట్ అధ్యక్షులు బుక్కే రెడ్డినాయక్.సుండుపల్లి మండల ఐ టి డి పి ఇంచార్జ్ ఎల్వి రమణ. కమిటీ ఉపాధ్యక్షులు మూదే. జయచంద్ర నాయక్, కురపల్లి రవి. బూత్ కమిటీ అధ్యక్షులు బత్తల. వెంకటేష్. వేమల. రమేష్.బండి నరేష్.మూదే. దేవేందర్ నాయక్. మోహన తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని కల్వానాయుని చెరువు. గోప గోడిపల్లి. గ్రామాలలో ఈ ఏడాది 2023 లో ఖరీఫ్ సీజన్లో సాగుచేసి దెబ్బతిన్న వేరు శనగ. వరి. వివిధ పంటలను మంగళవారం ఆయన పరిశీలించారుఅనంతరం రైతులతో సమావేశమ య్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన వరి .వేరుశనగ పంటలు వర్షం రాకపోవడంతో పూర్తిగా ఎండి పోయాయని ఈ విషయం పై బుధవారం కేంద్ర బృందం పంటలను పరిశీ లించడానికి మీ గ్రామాలకు వస్తున్నారని రైతులకు తెలిపా రు. పంట సా గు చేసి నష్టపోయిన పంటలకు పరిహారంను బృందానికి వివరించాలని నష్టపరి హారం వచ్చే విధంగా రైతులు అధికా రుల దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు. అవి కాకుండా గ్రామాల్లో ఏమైనా సమస్యలున్న వారి దృష్టికి తీసుకువెళ్లాలన్నారు.

విశ్వనాథపురం ఆంజనేయ స్వామి దేవాలయంలో చోరీ

విశాలాంధ్ర - మైదుకూరు : చాపాడు మండలం విశ్వనాథ పురం ఆంజనేయస్వామి దేవాలయంలో దొంగతనం సోమవారం అర్ధరాత్రి సమయంలో హుండీని పగలగొట్టి దోచుకెళ్లినట్లు గ్రామస్తుల వివరణ.గత ఏడు నెలలుగా హుండీ లెక్కింపు చేయకపోవడంతో సుమారు 5నుండి 6 లక్షల రూపాయలు ఉంటుందని గ్రామస్తుల అభిప్రాయం. శ్రావణమాసం,కార్తీక మాసం లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేలాది రూపాయలు కానుకలు సమర్పించడంతో పెద్ద మొత్తంలో ఉంటుందని దొంగలు ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారని గ్రామస్తుల అభిప్రాయం.

వీఆర్ఏల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-కడప రూరల్ : ఈనెల 14న ముఖ్య మంత్రి అధ్యక్షతన జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి సానుకూలమైన నిర్ణయం తీసుకోవాలని ఏపీ వీఆర్ఏల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య డిమాండ్ చేశారు... ఈ సందర్భంగా పత్రికలకు ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొమ్మది ఈశ్వరయ్య మాట్లాడు తూ రాష్ట్రంలో దాదాపు 24 వేల మంది వీఆర్ఏలు రాత్రి అనక పగులనక పనులు చేస్తున్నారని... వీరికి కేవలం 10500 చాలీచాలని వేతనం ఇస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని విమర్శించారు.. గ్రామాల్లో ప్రతి ప్రభుత్వ పథకం అమలులో వీఆర్ఏల పాత్ర కీలకమని అన్నారు... 2017 మార్చి 24వ తేదీన విజయవాడలోని అలంకార్ సర్కిల్లో వీఆర్ఏలు తమ సమస్యల పైన ఆందోళన చేస్తూ ఉంటే నాటి ప్రతిపక్ష నేత ప్రస్తుత ముఖ్య మంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు తమ ఆందోళన వద్దకు వచ్చి మా ప్రభుత్వం అధికా రం లోకి వచ్చిన వారం లోపల అన్ని సమస్యలు పరిష్కరిస్తాం అని హామీ ఇచ్చారని ఈశ్వరయ్య గుర్తు చేశాడు... నేటికి నాలుగున్నర సంవ త్సరం గడిచిన ఇంతవరకు వీఆర్ఏల సమస్యల పైన నోరు మెదపలేదని విమర్శించారు.... ఈనెల 14 తేదీన జరిగే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలోనైనా తమ బాధలను కష్టాలను అధ్యయనం చేసి తమకు తీపి కబురు అందిస్తారని కళ్ళల్లో ఒత్తులు వేసుకొని వీఆర్ఏలు ఎదురు చూస్తున్నారని అన్నారు.... రాష్ట్ర క్యాబినెట్ లో వీఆర్ఏలకు సానుకూలమైన స్పందన రాకపోతే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి రాష్ట్రస్థాయిలో దశలవారి ఉద్యమానికి సన్నద్ధం అవుతామని తెలిపారు...

శ్రీవిద్య జూనియర్ కళాశాలాలో ఎయిడ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ కడప జిల్లా వారి ఆదేశాల ప్రకారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ వారోత్సవాలు పురస్కరిం చుకొని చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీవిద్యా జూనియర్ కళాశాల విద్యార్థులకు హెచ్ఐవీ/ ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీకాంత్, సిబ్బంది రామ్మోహన్, నాగరాజులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా చైతన్య ఎడ్యుకేశన ల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రాజెక్టు మేనేజర్ పి.నరేష్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి పరీక్షలు ఎక్కడ నిర్వ హిస్తారు, హెచ్ఐవి వ్యాధిగ్రస్థు లకు ఏఆర్టీ మందులు ఎక్కడ దొరుకుతాయి, హెచ్ఐవి సోకిన గర్భవతి నుండి బిడ్డకు రాకుండా మందులు ఉపయోగించి రక్షించవచ్చు అన్నారు. అలాగే ప్రతిఒక్కరు 1097టోల్ ఫ్రీ నెంబరుకు కాల్‌చేసి హెచ్ఐవీపై సందేహాలు నివృత్తి చేసేకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది పుల్లయ్య, భాగ్యలక్ష్మి, సునీత, ఉమామహేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆరవ మండల మహాసభ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామి ళ్ల పట్టణంలో ఏఐటీయూసీ ఆరో మండల మహాసభ జిల్లా ప్రధాన కార్య దర్శి నాగ సుబ్బారెడ్డి జెండా ఆవిష్కరిం చారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఈ దేశంలో నరేంద్ర మోదీ కులాల, మతాలు మధ్య చిచ్చుపెట్టి కార్మికుల ఉద్యమానికి అడ్డుగోడల నిలిచి వారి హక్కులను, చట్టాలను నిర్వీర్యం చేసి కార్మికుల జీవితాలను, కార్పొరేట్ శక్తులకు బజారులో అమ్మకానికి పెట్టిన విధంగా వ్యవహ రించడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పను మనమే తిప్పను అన్ని నినాదంతో ప్రజలను నమ్మిం చి, మోసం చేస్తున్నారని దానికి నిదర్శనం అంగన్వాడలకు పక్క రాష్ట్రం కన్నా వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తానని చెప్పి, ఇవ్వకపోవడం వల న సమ్మెలోకి వెళ్లడం జరి గిం దన్నారు. వి ఆర్ ఏ లకు ఇచ్చిన మాట నిల బెట్టు కోకపోవడం, డీజిల్, పెట్రోల్ వంట గ్యాస్ జీఎస్టి పరిధిలోకి తీసుకు రాకపోవడం, కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ఈ సమావేశం అబ్దుల్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, చెన్నయ్య, ఫిరోజ్, సునీల్, మండల నాయకులు ఆటో, హమాలి, పంచాయతీ ,భవన నిర్మాణం, మధ్యాహ్నం భోజనం, కార్మికులు పాల్గొన్నారు.

అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

నేటి నుండి అంగన్వాడీల సమ్మెను బలోపేతం చేయాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర - కమలాపురం : అంగన్వాడి కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలంటూ ఏఐటియుసి, సిఐటియు అంగ న్వాడీ కార్యకర్తల యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా బైఠా యించి నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎస్ మంజుల ఏఐటియుసి ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పీ చంద్రశేఖర్ డి రాణి అంగన్వాడి వర్కర్స్ ప్రాజెక్టు నాయకు రాలు జ్యోతిలు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కన్నా అదనంగా వెయ్యి రూపాయలు వేతనం ఇస్తామన్న జగన్మోహన్ రెడ్డి మాటలు ఏమైనవని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీని తక్షణమే అమలు చేయాల న్నారు. మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లు గా మార్చి, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ఐసిడిఎస్ కు బడ్జెట్ యందు నిధులు పెంచి, ప్రీ స్కూల్ బలోపేతం చేయాలన్నారు. అర్హులైన హెల్పర్స్ కు ప్రమోషన్లు నిబంధనలను రూపొందించి, ప్రమోషన్ల వయసు 50 సంవత్సరాలు పెంచాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 2017 టీఏ, డీఏ ఇతర బకాయిల బిల్లులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు రామలక్ష్మి భవాని సులోచన యశోద రమిజా విజయలక్ష్మి ప్రభావతి మల్లీశ్వరి లక్ష్మీదేవి శుభరత్న వసంత సివమ్మ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా వాటర్ బాటిల్స్, బిస్కెట్లు పంపిణీ

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం 1,2, 3, వార్డు నందు సామాజిక సాధికార బస్సు యాత్రకు రాజంపేటకు సర్పంచ్ చేవూరి ఓబయ్య నేతృత్వంలో మహిళలు ఆర్టీసీ బస్సులో తరలి వెళ్లారు. ఉచితంగా సాయి కృష్ణ హ్యాండ్లూమ్స్ అధినేత సర్పంచ్ చేవూరి ఓబయ్య మహిళలకు వాటర్ బాటిల్స్, బిస్కెట్స్ సొంత నిధులతో వారికి అందించారు. దాదాపు 60 మంది మహిళలు బస్సు యాత్రకు తరలి వెళ్లారు. ఈ కార్యక్ర మంలో మాధవరం గ్రామ సర్పంచ్ జానకి రామయ్య గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తం గా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమీషనర్ వెంకటరమణ య్య పిలుపు నిచ్చారు. మంగళవారం కౌన్సిల్ సమా వేశంలో సచివాలయ సిబ్బందితో సమా వేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కమీషనర్ మాట్లా డుతూ ఈనెల 15వ తేది నుండి ఫిబ్రవరి 3వ తేది వరకు ఆడుదాం ఆంధ్ర కార్యక్ర మం జరుగు తుందన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డి, కోకో, బ్యాడ్మింటన్, డబుల్ టోర్నమెం ట్‌లో 15సంవత్స రాలు పైబడిన పురు షులు, మహిళలు పాల్గొనాలన్నా రు. ఈ కార్యక్రమంలో పీడీ శ్యాము యేల్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అంగన్వాడీ లకు కనీసం వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన సమ్మెలో భాగంగా ప్రొద్దుటూరు అర్బన్ ప్రాజెక్ట్ ఎదుట అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) పట్టణ కార్యదర్శి విజయ ఆధ్వర్యంలో సమ్మె బాట చేపట్టారు. ఈ మేరకు సీడీపీఓ హైమావతికి నోటీసులు అందచేశారు. సమ్మెలో రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బ రాయుడు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధీర్, మంజులలు అంగ న్వాడి నాయకురాలు గౌసియా, పద్మశ్రీ, శారద, రాధా, షకీలా, సుజాత, గంగ, శివ, లీలా తదితరులు పాల్గొన్నారు.